https://epaper.kalamnigha.in

# కలం నిఘా

WWW.KALAMNIGHA.COM.

హైదరాబాద్ : శనివారం 24 ఫిబ్రవరి 2024

తెలుగు దినపత్రిక

సంపుటి: 13, సంచిక : 325, పేజీలు : 8, వెల :4/-

Published From: Hyderabad, Karimnagar, Nizambad, Warangal, Vijayawada, Tirupathi, Kurnool, Vishakapatnam





website: www.kalamnigha.com
e-paper: www.kalamnigha.in
ప్రపంచ నలు మూలల్లో
ఇక నుండి ఎక్కడైన, ఆన్‌లైన్ డిజిటల్ లో
కలం నిఘా ను చదవండి, చదివించండి.
కలం నిఘా




## పలువురు కలెక్టర్ల బదిలీ

### సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు

**హైదరాబాద్ ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** తెలంగాణలో అధికారుల బదిలీలు కొనసాగుతున్నాయి. తాజాగా ఐదుగురు ఐఏఎస్ అధికారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ బదిలీ అయ్యారు. ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శిగా నియమించారు. సిద్దిపేట మిగతా 2లో..

## నేడు తల్లుల వన ప్రవేశం

### మొక్కులు చెల్లించి భక్తుల తిరుగు ప్రయాణం



**మేడారం ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్)** ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరుగుచున్న గిరిజన మహా జాతరకు లక్షలాదిగా తరలి వచ్చిన భక్తులు పిల్లాపాపలతో నాలుగైదు రోజులుగా వనంలో గడిపారు. కాగా వన దేవతలు బుధవారం కన్నెపల్లి నుండి సారలమ్మ గురువారం సాయంత్రం చిలకల గుట్ట నుండి సమ్మక్కలను గిరిజన పూజారులు సాంప్రదాయ బద్ధంగా మిగతా 2లో..

## మేడారంలో గవర్నర్ పూజలు

### గద్దెల వద్ద కేంద్రమంత్రితో కలిసి పూజలు

### నిలువెత్తు బంగారం సమర్పణ



**మేడారం ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** మేడారం సమక్క ` సారమ్మ మహా జాతర వైభవంగా జరుగుతోంది. ఇప్పటికే పెద్దసంఖ్యలో భక్తులు మేడారంకు చేరుకుని మొక్కులు చెల్లించుకుంటున్నారు. శుక్రవారం రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ , కేంద్ర మంత్రి అర్జున్ ముండా మేడారం చేరుకుని అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్, కేంద్రమంత్రి నిలువెత్తు బంగారం సమర్పించి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం తమిళిసై, అర్జున్ ముండా వనదేవతలను దర్శించుకున్నారు. దర్శనానంతరం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ దేశ, రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని సమ్మక్క సారలమ్మను కోరానని తెలిపారు. ఇది గొప్ప జాతర అని కొనియాడారు. లక్షల కొద్దీ ప్రజలు తరలివచ్చి అమ్మవార్లను దర్శించుకుంటున్నారని తెలిపారు. 'నేను గవర్నర్‌గా మూడోసారి మేడారం జాతరకు మిగతా 2లో..




## ఉత్తర దక్షిణం అంటూ...

# కేంద్రం వివక్ష

### కుంభమేళా తరహాలో మేడారం జాతరను గౌరవించాలి

- అక్కడ ఇచ్చినట్లే ఇక్కడా నిధులు ఇవ్వాల్సిందే
- మేడారంను ప్రధాని మోడీ, అమిత్ షాలు దర్శించాలి
- అమ్మవార్లను తృణీకరించడం వల్లనే కెసిఆర్ ఓడిపోయారు
- 27న రెండు గ్యారెంటీలను ప్రారంభించనున్న ప్రియాంక
- త్వరలో ప్రెస్ క్లబ్ చైర్మన్ నియామకం
- జర్నలిస్టుల సమస్యలకు పరిష్కారం
- అమ్మవార్లను దర్శించుకున్న సిఎం రేవం

**ములుగు ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారంటీల్లో మరో రెండిరటి అమలుకు ముహూర్తం ఖరారైంది. రూ.500కే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ గ్యారంటీలను 27న సాయంత్రం ప్రారంభించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ పథకాల ప్రారంభోత్సవానికి కాంగ్రెస్ అగ్ర నాయకురాలు ప్రియాంకా గాంధీ హాజరవుతారని చెప్పారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రత్యేక హెలికాప్టర్‌లో



మేడారం వెళ్లి సమ్మక్క` సారలమ్మలను రేవంత్ దర్శించుకున్నారు. అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వన దేవతలను కోరుకున్నట్లు వెల్లడిరచారు. మేడారం మహాజాతరపై కేంద్ర ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష అని సీఎం రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. మంత్రి సీతక్క కృషితో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర పండుగగా మేడారం జాతరను ప్రకటించారని గుర్తుచేశారు. కుంభమేళాను కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించినప్పుడు సమ్మక్క` సారలమ్మ జాతరను గుర్తిస్తే తప్పేంటీ అని నిలదీశారు. దక్షిణాది కుంభమేళాకు ప్రాముఖ్యం ఇచ్చినప్పుడు మేడారం జాతరను కేంద్రం ఎందుకు విస్మరిస్తుందని మిగతా 2లో..

## మలుపు తిరిగిన కవిత భవిష్యత్తు

### లిక్కర్ కేసులో సాక్షి స్థానం నుండి నిందితురాలిగా మారిన వైనం

### ఈనెల 26న విచారణకు రావాలని సిబిఐ సమన్లు

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్)** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో మలుపు చోటుచేసుకుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను సీబీఐ ఈ కేసులో నిందితురాలిగా చేర్చింది. ఈనెల 26న ఢిల్లీలోని సీబీఐ కార్యాలయానికి విచారణకు రావాలని ఆదేశించింది. విచారణకు హాజరు కావాలని 41ఏ కింద సమన్లు జారీ చేసింది. వాస్తవానికి 26న విచారణకు రావాలని సీబీఐ ఇంతకు ముందే నోటీసులు ఇచ్చింది. అయితే గత నోటీసుల్లో ఆమెను సాక్షిగా పేర్కొన్న సీబీఐ దాన్ని సవరిస్తూ ఇప్పుడు నిందితురాలిగా పేర్కొంది. ఈ పరిణామం బీఆర్ఎస్ శ్రేణులను కలవర పాటుకు గురి చేస్తోంది. గత డిసెంబర్ లో కవితను సీబీఐ విచారించింది. ఇప్పటి వరకు ఈడీ మూడు సార్లు విచారణ జరిపింది. అయితే సీబీఐ విచారణకు కవిత హాజరవుతారా? లేక కోర్టును ఆశ్రయిస్తారా? అనే విషయంలో ఆసక్తి నెలకొంది. గతంలో ఈ కేసులో కేవలం సాక్షిగా మాత్రమే ఉన్న కవిత ఇప్పుడు నిందితురాలిగా మారడంతో కేసు విచారణ కీలక మలుపు తిరిగినట్టయింది.



## జగన్ పర్యటనకు మాగుంట దూరం

### ఆహ్వానం అందక పోవడంతో కార్యక్రమానికి గైర్హాజరు



ఒంగోలు ఫిబ్రవరి 23(నిఘా న్యూస్) ఒంగోలులో సీఎం వైయస్ జగన్ పర్యటనకు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి దూరంగా ఉన్నారు. నగరంలో ఇళ్ళు లేని 21 వేల మంది పేదలకు ఇళ్ళ స్థలాలు పంపిణీ చేసేందుకు సీఎం వైయస్ జగన్ మిగతా 2లో..



## ఎన్నికల బరి నుండి... చంద్రబాబు పారిపోతున్నారు

- మనం సిద్ధం అంటే..భయపడుతున్నారు
- కుప్పంలోనే ఓడి పోయే పరిస్థితి
- ప్రకాశం పర్యటనలో సిఎం జగన్ ఎద్దేవా

ఒంగోలు ఫిబ్రవరి 23(నిఘా న్యూస్) మేం ఎన్నికలకు సిద్ధం అంటే..చంద్రబాబు పారిపోతున్నారని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. కుప్పంలోనే పోటీచేసే పరిస్థితి లేదని ఆయన సతీమణి భువనేశ్వరి అన్నట్లుగా వార్తలు వచ్చాయన్నారు. రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడికీ చంద్రబాబు సెంటు స్థలం ఇవ్వలేదని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. కానీ, మనం మంచి చేస్తుంటే కోర్టులకు వెళ్లి రాక్షసుల్లా అడ్డుకున్నారు. పేదలకు మంచి జరగకుండా మిగతా 2లో..

## సీసీఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం



2 లో..

- బాలీవుడ్, టాలీవుడ్ సెలబ్రెటీలు ఆడనున్నారు
- ఉచితంగా 10 వేల మంది కాలేజీ విద్యార్థులకు ఎంట్రీ
- హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్‌మోహన్ రావు

## సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు

- కలసి పోటీచేయాలన్నదే మా లక్ష్యం
- అమిత్ షాతో కుమారస్వామి భేటీ

**బెంగళూరు ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** కర్ణాటక నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీకి సీట్ల షేరింగ్ విషయంలో బీజేపీతో ఎలాంటి సమస్యలు లేవని జేడీఎస్ నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి తెలిపారు. కేంద్ర హోం మిగతా 2లో..



## ఎమ్మెల్యే నందిత... పాడె మోసిన నేతలు


- లాస్య నందితకు సిఎం రేవంత్ నివాళి
- ఎమ్మెల్యే నందిత కుటుంబానికి కేసీఆర్ ఓదార్పు
- అధికార లాంఛనాలతో ముగిసిన అంత్యక్రియలు







**హైదరాబాద్ ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** ఓఆర్ఆర్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బీఆర్ఎస్ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత భౌతిక కాయం వద్ద సీఎం రేవంత్ రెడ్డి నివాళులు అర్పించారు. లాస్య నందిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. సీఎంతో పాటుగా మంత్రులు పొంగులేటి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లాస్య నందిత భౌతికకాయానికి నివాళులర్పించారు. యువ ఎమ్మెల్యే ప్రమాదంలో మరణించడం దురదృష్టకరమని అన్నారు. ఏడాదిలోపే సాయన్న, ఆమె కుమార్తె మరణించడం జీర్ణించుకోలేని విషయమని అన్నారు. శుక్రవారం తెల్లవారుజామున కారు ప్రమాదంలో లాస్య నందిత మృతి చెందిన విషయం తెలిసిందే. తలకు బలమైన గాయం, ఇంటర్నల్ బ్లీడిరగ్ వల్లే లాస్య నందిత చనిపోయినట్టు పోస్టుమార్టం చేసిన వైద్యులు తెలిపారు. తరవాత లాస్యనందిత అంతిమయాత్ర ప్రారంభం కాగా బీఆర్ఎస్ మిగతా 2లో..



## కెసిఆర్ అవినీతే... ఆయనను బొంద పెట్టింది

- కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓటమి
- బిఆర్ఎస్ ఒక్కసీటు గెల్చినా లాభం లేదు
- విజయసంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి

**మంచిర్యాల ఫిబ్రవరి 23(నిఘా న్యూస్)** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కుటుంబ పాలన ఖతమైందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిపేర్కొన్నారు. కెసిఆర్ అవినీతే ఆయనను బొందపెట్టిందన్నారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రలో కిషన్ రెడ్డి సంచలన మిగతా 2లో..

# పలువురు కలెక్టర్ల బదిలీ

మొదటిపేజీ తరువాయి..
కలెక్టర్‌గా మిక్కిలినేని మను చౌదరి నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్‌గా రిజ్వాన్ బాషా షేక్ నియామకం అయ్యారు. జనగామ కలెక్టర్ శివలింగయ్యను జీఏడీలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శిగా శైలజ రామయ్యర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. లోక్ సభ ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ మరోసారి పలువురు ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర సీఎస్ శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌ను నీటిపారుదల శాఖ స్పెషల్ సెక్రటరీగా బదిలీ చేశారు. సిద్ధిపేట నూతన కలెక్టర్ గా కామారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని నియమించించారు. వరంగల్ మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషాను జనగాం జిల్లా కలెక్టర్‌గా బదిలీ చేశారు.అలాగే జనగామ జిల్లా కలెక్టర్ శివ లింగయ్యను సాధారణ పరిపాలన శాఖలో రిపోర్టు చేయాల్సిందిగా ఆదేశించారు. ప్రస్తుత పర్యాటక, సాంస్కృతిక, యువజన సర్వీసుల శాఖ ముఖ్య కార్యదర్శిగా ఉన్న శైలజా రామయ్యర్‌కు రెవెన్యూ ముఖ్య కార్యదర్శి బాధ్యతలను అదనంగా అప్పగించింది. ఇంతకాలం ఆ బాధ్యతలు అదనపు హోదాలో చూస్తున్న సునీల్ శర్మను అక్కడి నుంచి రిలీవ్ చేసింది రాష్ట్ర సర్కార్.

# నేడు తల్లుల వన ప్రవేశం

మొదటపేజీ తరువాయి..
డోలు వాయిద్యాలతో తీసుకొచ్చి గద్దెలపై ప్రతిష్టించగా భక్తులు అమ్మవార్లకు మొక్కులు అప్పగించి శుక్రవారం ఉదయం నుండి ఇంటి బాట పట్టారు. రెండు నెలల నుండి మేడారంనకు వస్తున్న భక్తులు వనదేవతల గద్దెలను దర్శించుకొని తమ మొక్కలు ముందస్తుగానే చెల్లించుకుంటూండగా అధికారికంగా ఈ నెల 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మహా జాతర జరుగుతుండడంతో సమ్మక్క సారలమ్మ గద్దెలకు వచ్చిన తర్వాతనే భక్తులు మొక్కులు అప్పచెప్పడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. కాగా నేడు సమ్మక్క సారలమ్మ దేవతలు వన ప్రవేశం చేయటంతో ఈ మహాజాతర ముగుస్తుందని పూజారులు తెలిపారు.

# సీసీఎల్‌కు హైదరాబాద్ ఆతిథ్యం

ఉప్పల్ ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్) : సెలబ్రెటీ క్రికెట్ లీగ్ (సీసీఎల్)కు ఆతిథ్యమిచ్చేందుకు హైదరాబాద్‌లోని ఉప్పల్ స్టేడియం ముస్తాబవుతుందని హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) అధ్యక్షుడు అర్శనపల్లి జగన్‌మోహన్ రావు వెల్లడించారు. ఈ లీగ్ తొలి అంచె మ్యాచ్‌లు షార్జాలో జరుగుతుండగా, వచ్చే నెల ఒకటవ తేదీ నుంచి మూడవ తేదీ వరకు జరగనున్న రెండో అంచె పోటీలు హైదరాబాద్ వేదికగా నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఈ లీగ్‌లో ఆడేందుకు బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌తో పాటు దేశంలోని పలువురు సినీ ప్రముఖులు, తారలు హైదరాబాద్ విచ్చేస్తున్నారని చెప్పారు. 10 వేల మంది కాలేజ్ విద్యార్థులకు ఫ్రీ ఈ మ్యాచ్‌లను హైదరాబాద్, తెలంగాణ కాలేజీ విద్యార్థులకు ఉచితంగా చూపించాలనే తన తాపత్రయంతో సీసీఎల్ వారిని కోరగా, అడగ్గానే అంగీకరించారని జగన్‌మోహన్ రావు తెలిపారు. దీంతో రోజుకు పది వేల మంది కాలేజీ (ఇంటర్మీడియేట్, డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, మెడికల్) విద్యార్థులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతిస్తామని చెప్పారు. ఆసక్తి గల కళాశాలల ప్రిన్సిపాల్స్ హెచ్‌సీఏ ఈమెయిల్ hca.ccl2024@gmail.com కు తమ విద్యాసంస్థల నుంచి ఎంత మంది వస్తున్నారో విద్యార్థుల పేర్లతో సహా ఈమెయిల్ చేయాలని సూచించారు. స్క్రూటిని అనంతరం తమ సిబ్బంది వారికి ప్రత్యుత్తరం ఇస్తారని తెలిపారు. మ్యాచ్‌లకు విచ్చేసే విద్యార్థులు ఐడీ కార్డులతో రావాల్సి ఉంటుందని చెప్పారు.

### హైదరాబాద్ ఆరు మ్యాచ్‌లు

హైదరాబాద్‌లో మొత్తం ఆరు మ్యాచ్‌లు జరగనున్నాయని జగన్‌మోహన్ రావు చెప్పారు. ఇందులో హీరో అక్కినేని అఖిల్ కెప్టెన్సీలోని టాలీవుడ్ టీమ్ తెలుగు వారియర్స్ కూడా ఆడుతోందని తెలిపారు. రోజుకు రెండు మ్యాచ్‌లు చొప్పన మూడ్రోజులు ఆరు మ్యాచ్‌లు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ముంబై హీరోస్, కేరళ స్ట్రయికర్స్, భోజ్‌పురి దబాంగ్స్, బెంగాల్ టైగర్స్, చెన్నై రైనోస్, కర్ణాటక బుల్డోజర్స్, పంజాబ్ డి షేర్ జట్లు తలపడ నున్నాయని తెలిపారు. ప్రతి టీమ్ తరఫున ఆయా సినీ ఇండస్ట్రీ సెలబ్రెటీలు ఆడనున్నారని జగన్ మోహన్ రావు చెప్పారు.

# మేడారంలో గవర్నర్ పూజలు



మొదటిపేజీ తరువాయి..
రావడం నా అదృష్టం అని గవర్నర్ తమిళిసై హర్షం వ్యక్తం చేశారు. ఇది దేశంలోనే అతిపెద్ద ఆదివాసి జాతర అని కేంద్రమంత్రి అర్జున్ ముండా అన్నారు. పలు రాష్ట్రాల నుంచి భక్తులు, ఆదివాసీలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చారన్నారు. సమ్మక్క సారలమ్మను దర్శించుకోవడం ఆనందంగా ఉందని కేంద్రమంత్రి అన్నారు. కాగా సమ్మక్క`సారలమ్మల నామస్మరణతో మేడారం మహా జాతర ప్రాంగణం మార్మోగుతోంది. అమ్మవార్లకు పసుపు, కుంకుమ, ఎత్తు బంగారాలను భక్తులు సమర్పిస్తున్నారు. ఇప్పటికే గ్దదెలపైకి సమక్క సారలమ్మలు చేరుకోవడంతో అమ్మవార్లను దర్శించుకునేందుకు పెద్దసంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు. ఈనెల 21 నుంచి జాతర ప్రారంభమవగా నాలుగు రోజుల పాటు వనదేవతల జాతర జరగనుంది. తిరిగి అమ్మవార్ల వనప్రవేశంతో జాతర ముగియనుంది.

# కెసిఆర్ అవినీతే... ఆయనను బొంద పెట్టింది



మొదటిపేజీ తరువాయి..
వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పాపాల ఫలితంగానే బీఆర్ఎస్ ఓడిపోయిందన్నారు. ఫామ్ హౌస్‌కు వెళ్లి కాలు విరగొట్టుకున్నాడన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఓటేస్తే వృథా అవుతుందన్నారు. ఆ పార్టీ ఒక్క ఎంపీ సీటు గెలిచినా తెలంగాణకు లాభం లేదని గెలవకున్నా రాష్ట్రానికి నష్టం ఉండదన్నారు. మోసపూరిత కాంగ్రెస్ ను కూడా నమ్మొద్దని అవినీతి కి చిరునామా ఆ పార్టీ అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికలు దేశ భవిష్యత్తుకు సంబంధించినవని మోదీతోనే దేశ భవిష్యత్తు భద్రంగా ఉంటుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. దేశంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు చచ్చేది లేదన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వాన్ని కాంగ్రెస్ నాయకులే వద్దంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని ఏలి రూ.12 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కాజేసిందని ఆరోపించారు. దేశంలో సకల సమస్యలకు కాంగ్రెస్ కారణమన్నారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు సైతం మోదీనే ప్రధాని కావాలని ఆకాంక్షిస్తున్నారని అన్నారు.





# ఉత్తర దక్షిణం అంటూ... కేంద్రం వివక్ష

మొదటిపేజీ తరువాయి..
ప్రశ్నించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జాతరకు రావాలని కోరారు. మేడారం జాతరలో సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. సీఎంకు అతిథి మర్యాదలతో సత్కరించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ సమ్మక్కను దర్శనం చేసుకోకపోవడం వల్లే మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మూల్యం చెల్లించుకున్నారని బీజేపీకి కూడా అదేగతి పడుతుందని హెచ్చరించారు. ములుగు జిల్లాతో, మంత్రి సీతక్కతో నాకు ప్రత్యేక అనుబంధం ఉంది. ముఖ్యమైన కార్యక్రమాలన్నీ మేం ఇక్కడి నుంచే ప్రారంభించాం. 'హాథ్ సే హాత్ జోడో యాత్ర' ఇక్కడి నుంచే ప్రారంభించా. మేడారం జాతరలో భక్తులకు ఇబ్బందులు రాకుండా రూ.110 కోట్లు మంజూరు చేశాం అని చెప్పారు. మేడారం జాతరపై కేంద్రం వివక్ష చూపడం సరికాదని సిఎం రేవంత్ అభిప్రాయపడ్డారు. జాతీయ పండుగగా ప్రకటించడం సాధ్యం కాదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చెప్పినట్లుగా పత్రికల్లో చూశాను. కేంద్రం కుంభమేళాను జాతీయ పండుగగా నిర్వహిస్తోంది. వందల కోట్లు విడుదల చేసింది. దక్షిణాది కుంభమేళా మేడారం జాతరకు మాత్రం కేవలం రూ.3 కోట్లు కేటాయించింది. తెలంగాణ ను కేంద్రం నిర్లక్ష్యం చేస్తోందనేందుకు ఈ జాతర పట్ల వ్యవహరిస్తున్న తీరే నిదర్శనం. అయోధ్యలో రాముడిని దర్శించుకోవాలని ప్రధాని మోదీ, అమిత్ షా చెప్పారు. ఆ మాదిరిగానే మేడారం జాతరను వారిద్దరూ వచ్చి దర్శించుకోవాలి. వారిని అధికారిక హోదాలో స్వాగతం పలికే బాధ్యతను నేను, మంత్రివర్గం చూసుకుంటాం అన్నారు. మేడారానికి జాతీయ హోదా ఇవ్వలేమంటూ కిషన్ రెడ్డి ఆదివాసీలను అవమానించొద్దన్నారు. సీఎం కేసీఆర్ మేడారం సందర్శించుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకున్నారు. భవిష్యత్తులో మీకూ అదే పరిస్థితి వస్తుందని కిషన్ రెడ్డికి చెబుతున్నానని అన్నారు. కేంద్రం ఉత్తర, దక్షిణ భారతం అంటూ వివక్ష చూపడం మంచిది కాదు. దక్షిణ భారత్‌లోనే కాదు.. ప్రపంచ వ్యాప్తంగా మేడారం జాతరకు గుర్తింపు ఉందన్న విషయం మరువరాదన్నారు. సమ్మక్క, సారలమ్మ నుంచి స్ఫూర్తి పొందాం. తండాలు, గూడేల్లోనూ ప్రజాపాలనకు శ్రీకారం చుట్టాం. ఆదివాసీల పక్షాన పోరాడి వారు నేల కొరిగారు. అందుకే వందల ఏళ్లయినా వారిని దేవుళ్లుగా కొలుస్తున్నారని సిఎం రేవంత్ అన్నారు. గత పదేళ్లుగా పాలకుల నిరంకుశ ధోరణులపై కొట్లాడాం. తద్వారా ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకున్నాం. ప్రజా సమస్యల్ని పరిష్కరించేందుకు మా శాయశక్తులా ప్రయత్నిస్తున్నాం. మాది ప్రజల అజెండా. మా దృష్టికి తీసుకొచ్చిన సమస్యల్నే విధానాలుగా రూపొందించి పరిష్కారం కోసం పనిచేస్తామని రేవంత్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో దోపిడీని కళ్లకు కట్టినట్టు చూపాం. విద్యుత్ విషయంలో గత ప్రభుత్వ తప్పులను ప్రజల ముందు ఉంచాం. కేసీఆర్ అవినీతిపై సీబీఐకి ఇవ్వాలని భాజపా కోరుతోంది. పదేళ్లుగా కేంద్రంలో ఉన్నది భాజపా ప్రభుత్వమే. సీబీఐ, ఈడీ, ఐటీ భాజపా చేతుల్లో ఉన్నా కేసీఆర్‌పై ఒక్క కేసూ పెట్టలేదు. కేసీఆర్ ప్రభుత్వ అవినీతిపై విచారణ చేపట్టలేదు. గతంలో కేంద్రానికి ఫిర్యాదు చేసినా విచారణ చేయలేదు. న్యాయ విచారణ నిర్ణయం తీసుకున్న తర్వాత భాజపా సీబీఐ విచారణ కోరుతోంది. త్వరలో విశ్రాంత హైకోర్టు లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరుపుతాం అని అన్నారు. భాజపా, భారాస మధ్య సమన్వయం, అవగాహన ఉంది. ఏడు సీట్లు కేసీఆర్, 10 సీట్లలో భాజపా ఎన్నికలకు వెళ్తున్నాయి. రైతులకు రూ.2లక్షల రుణమాఫీపై త్వరలో శుభవార్త చెబుతాం. మార్చి 2న మరో 6 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. త్వరలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్‌ను నియమించి జర్నలిస్టుల సమస్యల్ని పరిష్కరిస్తాం అని వెల్లడిరచారు. ఈనెల 27వ తేదీన మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తున్నామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉచిత గ్యాస్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం ఏఐసీసీ అగ్రనేత ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. సమ్మక్క ` సారలమ్మ ఆశీర్వాదంతోనే రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని చెప్పారు. జాతరకు 18 కోట్ల మంది మహిళలు మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వచ్చారని తెలిపారు. సమ్మక్క ` సారలమ్మలను నమ్ముకున్న జనం కోసం వారు అప్పటి పాలకులతో కొట్లాడి అమరులయ్యారని అన్నారు. తాము కూడా అమ్మవార్లనే స్ఫూర్తిగా తీసుకొని ప్రజల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా తమ ఎజెండాతో ముందుకెళ్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# జగన్ పర్యటనకు మాగుంట దూరం

(మొదటిపేజీ తరువాయి)
ఒంగోలుకు వచ్చారు. ఆయన పర్యటనలో ఎంపీ మాగుంటకు ఆహ్వానం అందలేదు. మరోవైపు ఒంగోలు పార్లమెంట్ వైసిపి ఇన్‌చార్జి చెవిరెడ్డి బాస్కర్‌రెడ్డి, ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసులుతో పాటు ఇతర వైసిపి ఎమ్మెల్యేలు కూడా సీఎం సభలో పాల్గొన్నారు. మాగుంటకు ఈసారి వైసిపి టికెట్ లేదని అధిష్టానం తేల్చి చెప్పిన నేపథ్యంలో ఆయనకు ఆహ్వానం అందకపోవడం వైసిపిలో చర్చ నడుస్తోంది. కనీసం సీఎం పర్యటనలోనైనా ఎంపిగా ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానం అందుతుందని మాగుంట భావించారు. అయితే అధికారుల నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో మాగుంట ఒంగోలుకు రాలేదు. ఈ పరిస్థితుల్లో సీఎం పర్యటనకు మాగుంట దూరంగా ఉండిపోయారు. దాదాపుగా రెండు నెలల క్రితమే వైసిపి సిట్టింగ్ ఎంపి మాగుంటకు తిరిగి టికెట్ ఇచ్చేది లేదని అధిష్టానం తేల్చి చెప్పడంతో ఆయనకు సీటు తిరిగి ఇవ్వాలని మాజీ మంత్రి, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని నెలరోజులపాటు అధిష్టానంతో పోరాటం చేశారు. అయితే సీఎం వైయస్ జగన్ స్వయంగా బాలినేనితో మాట్లాడిన తరువాత బాలినేని మెత్తపడ్డారు. ఈ పరిస్థితుల్లో మాగుంట టీడీపీతో టచ్‌లో ఉన్నారని ప్రచారం జరిగింది. ఒకవైపు వైసీపీలో టికెట్ లేకపోవడం, మరోవైపు టిడిపితో మాగుంట టచ్‌లో ఉన్నారన్న ప్రచారంతో ఒంగోలులో జరిగిన సీఎం పర్యటనకు స్థానిక సిట్టింగ్ ఎంపి మాగుంటకు ఆహ్వానం అందలేదని భావిస్తున్నారు. ప్రభుత్వం ఆలోచనకు అనుగుణంగానే అధికారులు కూడా ప్రోటోకాల్‌ను కూడా పక్కన పెట్టి ఎంపి మాగుంటకు ఆహ్వానం పంపలేదని తెలుస్తోంది. సీఎం ఒంగోలు పర్యటనకు ఆహ్వానం అందని నేపథ్యంలో ఎంపి మాగుంట టిడిపిలో లేదా, బిజెపిలో చేరేందుకు రంగం సిద్ధం చేసుకుంటున్నట్టు తెలుస్తోంది. టిడిపి` జనసే కూటమిలో బిజెపి చేరితే జాతీయ పార్టీగా ఉన్న బిజెపి నుంచి ఒంగోలు ఎంపిగా మాగుంట పోటీ చేస్తే బాగుంటుందని ఆయన అనుచరులు సూచిస్తున్నారట. ఒకవేళ టిడిపి`జనసే కూటమిలో బిజెపి లేకపోతే టిడిపి నుంచే ఎంపి అభ్యర్థిగా పోటీ చేసేందుకు మాగుంట సన్నాహాలు చేసుకుంటున్నట్టు చెబుతున్నారు. ఏదిఏమైనా ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పార్టీ మారే విషయం స్పష్టమైందంటున్నారు. ఈసారి టిడిపి లేదా బిజెపి నుంచి మాగుంట శ్రీనివాసులురెడ్డి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డిని ఎన్నికల్లో పోటీ చేయించే ఆలోచనలో ఉన్నారు.

# సీట్ల షేరింగ్‌లో సమస్య లేదు

మొదటిపేజీ తరువాయి..
మంత్రి అమిత్‌షాను తాను, తన కుమారుడు నిఖిల్ న్యూఢల్లీలో కలిసామని, సీట్ల షేరింగ్‌పై చర్చలు జరిపామని చెప్పారు. బీజేపీతో పొత్తుపై ఎలాంటి సమస్యలు లేవు. సీట్ల షేరింగ్ విషయంలోనూ లేవు. రాష్ట్రంలోని మొత్తం 28 సీట్లను గెలుచుకోవాలన్నదే మా కూటమి లక్ష్యం అని శుక్రవారం నాడిక్కడ మీడియాతో మాట్లాడుతూ కుమారస్వామి చెప్పారు. తన సమీప బంధువు, ప్రముఖ కార్డియాక్ సర్జన్ మంజునాథ్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశంపై అడిగినప్పుడు, మంజునాథ్‌పై అందరికీ మంచి అభిప్రాయం ఉందని, ఆయన సర్జన్‌గా రాష్ట్ర ప్రజలకు, వైద్యరంగానికి సేవలు అందిస్తున్నారని చెప్పారు. ఆ కారణంగానే ఆయనను రాజకీయాల్లోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారని, దానిపై తామింకా నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. కర్ణాటక కాంగ్రెస్ చీఫ్ డీకే శివకుమార్ సోదరుడు డీకే సురేష్ ప్రస్తుతం ప్రాతినిధ్యం వహిస్తున్న బెంగళూరు రూరల్ నియోజకవర్గం నుంచి కూటమి అభ్యర్థిగా మంజూనాథ్‌ను నిలబెడతారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. రాష్ట్రానికి నిధులను డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌పై లేజిస్లేటివ్ కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చేసిన ప్రసంగాన్ని కుమారస్వామి తప్పుపట్టారు. కర్ణాటక రాష్ట్రాన్ని అడుక్కుతినే రాష్ట్రంగా చేయాలని సిద్ధరామయ్య అనుకుంటున్నారా అని ప్రశ్నంచారు. కర్ణాటక సంపన్న రాష్ట్రమని, సొంతంగా టాక్స్ రెవెన్యూ ఉందని, దేశంలోనే నెంబర్ వన్‌గా నిలుస్తోందని అన్నారు. రాష్ట్రానికి ఎలాంటి నిధుల కొరత లేదన్నారు. అయితే రాష్ట్రాన్ని లూటీ చేయాలని అధికార పక్షం భావిస్తున్నందు వల్లే ఖజానా ఖాళీ అవుతోందని ఆరోపించారు. కేంద్రంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం ఘర్షణ వైఖరిని అవలంభిస్తోందని తప్పుపట్టారు. వైద్యులు తనను విశ్రాంతి తీసుకోవాలని సూచించడంతోనే ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉన్నట్టు ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

# ఎన్నికల బరి నుండి... చంద్రబాబు పారిపోతున్నారు




మొదటిపేజీ తరువాయి..
కోర్టులో 1191 కేసులు వేశారు. చంద్రబాబు కుట్రలను అధిగమించి పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తున్నాం. ఇప్పటికీ కూడా ఇళ్ల స్థలాలను అడ్డుకునేందుకు చంద్రబాబు కేసులు వేశారని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి జగన్ ఒంగోలులో 21వేల మంది అక్కా చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. అలాగే, ఒంగోలులో మంచి నీటి పథకం కూడా ప్రారంభించారు. రూ.231 కోట్ల విలువ చేసే భూమిని వారికి ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనం సిద్ధం అంటుంటే చంద్రబాబు సతీమణి సిద్ధంగా లేమంటున్నారు. కుప్పం నుంచే బైబై బాబు అంటున్నారు. చంద్రబాబును సమర్థించే వాళ్లు ఏపీలో లేని వాళ్లు మాత్రమే. చంద్రబాబు మాదిరి నాకు నాన్‌రెసిడెంట్స్ ఆంధ్రాస్ మద్దతు లేదు. మీ ఇంట్లో మంచి జరిగితే మీ బిడ్డకు తోడుగా ఉండండి. దళారులు, బ్రోకర్లను నేను నమ్ముకోలేదు. దేవుడి ఆశీస్సులు, ప్రజలే నా నమ్మకం. పేదలకు మనం మంచి చేస్తుంటే చంద్రబాబులో అసూయ పుట్టుకొస్తోంది. అమరావతిలో పేదలకు ఇళ్ల స్థలాలిస్తే కులాల మధ్య సమతుల్యం దెబ్బతింటుం దటాడు. ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అని చంద్రబాబు అవమానించాడు. ఇన్ని కుట్రలు చేసి కూడా చంద్రబాబు ఇంకా బరితెగించి రాజకీయాల్లో ఉన్నారు. చంద్రబాబు 650 హామీలిచ్చి 10 శాతం కూడా అమలు చేయలేదు. చంద్రబాబు నిసిగ్గుగా కొత్త మేనిఫెస్టోతో ప్రజల ముందుకు వస్తున్నారని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు దారుణాలు ఎల్లో మీడియాకు కనిపించవు. చంద్రబాబు లాంటి వారితో రాజకీయాలు భ్రష్టు పట్టాయి. ఏం మంచి చేశాడో చెప్పుకునేందుకు చంద్రబాబుకు ఏమీ లేవు. ఇదే సమయంలో దేశ చరిత్రలోనే 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం.

# ఎన్నికల ఏర్పాట్లలో ఇసి అధికారుల బిజీ

**పలు రాష్ట్రాల్లో పర్యటిస్తున్న అధికారుల బృందం**

**13 వరకు కొనసాగనున్న అధికారుల పర్యటన**

**ఆ తరవాతే ఎన్నికల నోటిఫికేషన్‌కు ఛాన్స్**

న్యూఢల్లీ,ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్) : : లోక్ సభ ఎన్నికల ఏర్పాట్లలో కేంద్ర ఎన్నికల సంఘం బిజీగా ఉంది. ఇప్పటికే పలు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘం అధికారులు పర్యటిస్తున్నారు. ఆయా చోట్ల ఎన్నికలు నిర్వహించేందుకు పరిస్థితులను అంచనా వేస్తున్నారు. తగువిధంగా సూచనలు చేస్తున్నారు. పలువురు అధికారులను బదిలీ చయిస్తున్నారు. ప్రస్తుతం తమిళనాడు రాష్ట్రంలో అధికారులు పర్యటిస్తున్నారు. తర్వాత ఉత్తర ప్రదేశ్ , జమ్ము కశ్మీర్‌లో పర్యటిస్తారు. అన్ని రాష్ట్రాల్లో అధికారుల పర్యటన మార్చి 13వ తేదీ లోపు ముగియనుంది. 13వ తేదీ తర్వాత ఏ క్షణమైన లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశం ఉంది. గత కొన్ని నెలలుగా రాష్ట్రాల్లో ఉన్న చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్లతో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు సమీక్ష నిర్వహిస్తున్నారు. సమస్యాత్మక ప్రాంతాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈవీఎంల తరలింపు, భద్రతా దళాల మొహరింపు, సరిహద్దుల్లో భద్రత కట్టుదిట్టం చేయాలని కేంద్ర అధికారులు స్పష్టం చేశారు. లోక్ సభ ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయం తీసుకోవాలని కేంద్ర అధికారులు భావిస్తున్నారు. లోక్ సభ ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఏఐ సేవలను వినియోగిస్తారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు సమాచారంపై కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు దృష్టిసారించారు. ఆ సమాచారం తొలగించేందుకు కేంద్ర ఎన్నికల సంఘంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కోసం ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎన్నికలు జరిగే సమయంలో సోషల్ మీడియాలో తప్పుడు సమాచారం ఉంటే ఆ కంటెంట్ వెంటనే తొలగిస్తారని పేర్కొన్నారు. పార్టీ లేదంటే అభ్యర్థి నిబంధలను ఉల్లంఘిస్తే వారి అకౌంట్లను సస్పెండ్ చేయాలని, లేదంటే ఖాతా బ్లాక్ చేయాలని సోషల్ మీడియా ఎలాట్ ఫామ్‌లను కోరతామని తేల్చిచెప్పారు. తప్పుడు సమాచారంపై ప్రత్యేక దృష్టిసారిస్తారు. సున్నిత ప్రాంతాల్లో ఆ సమాచారం ప్రభావం ఎక్కువగా ఉంటుందని భావిస్తున్నారు. ఆ వార్త నిజమో, అబద్దమో ఫ్యాక్ట్ చెక్ చేసి ప్రజలకు తెలియజేస్తామని స్పష్టం చేశారు.

## డా. ఆలూరి విల్సన్ "హరివిల్లు"
# కవిత్వం ఆవిష్కరణ సభ

హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్) : హైదరాబాద్ విద్యానగర్ లోని బి .సి . భవన్ లో అదివారం మధ్యాహ్నం 3 గంటలకు డా.ఆలూరి విల్సన్ రచించిన హరివిల్లు పుస్తక ఆవిష్కరణ సభ నిర్వహించ బడుతుందని తెలంగాణ కవుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు సుతారపు వెంకట నారాయణ తెలిపారు . ఈ సందర్భంగా ఆలూరి కల్చరల్ అండ్ సోషల్ ఆర్గనైషన్ మరియు తెలంగాణ కవుల సంఘ పక్షాన కవి సమ్మేళనం నిర్వహించడంతో పాటు రాజకీయ సామాజిక విద్య సాహితీ రంగాలలోని ప్రముఖులకు అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం ఉంటుందని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్ .కృష్ణయ్య రాజ్యసభ సభ్యులు అతిధులుగా డా. అమ్మంగి వేణుగోపాల్, నాళేశ్వరం శంకరం వడ్డేపల్లి కృష్ణ పొన్నూరు మదన్ మోహన్ పాలడుగు సరోజినీ దేవి, మాణిక్ తేజ డా.ఎన్ .ఇందిర రామకృష్ణ చంద్రమౌళి తదితర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు .

# ఎమ్మెల్యే నందిత... పాడే మోసిన నేతలు

మొదటిపేజీ తరువాయి..
నాయకులు భారీగా చేరుకున్నారు. మారేడుపల్లిలోని శ్మశానవాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. లాస్య నందిత పార్థివదేహానికి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కంటోన్మెంట్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లాస్య నందిత అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో జరిగాయి. ఇంటి నుంచి మారేడ్ పల్లి శ్మశాన వాటిక వరకు అంతిమ యాత్ర సాగింది. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, నియోజకవర్గం ప్రజలు పెద్ద సంఖ్యలో ఈ యాత్రలో పాల్గొని లాస్యకు తుది వీడ్కోలు పలికారు. ఇంటి నుంచి బయలుదేరిన అంతిమయాత్రలో మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, లాస్య పాడె మోశారు. అభిమానులు ఒక్కసారిగా భావోద్వేగానికి గురయ్యారు. లాస్య అమర్ రహే అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఘనంగా నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే లాస్య మరణం వార్త తెలిసినప్పటి నుంచి హరీశ్ రావుతోపాటు ఇతర నేతలు అన్నీ దగ్గరుండి చేశారు. పటాన్ చెరు ఆస్పత్రి నుంచి ఉస్మానియాకు రావటం, పోస్టుమార్టం ఆ తర్వాత ఇంటికి తీసుకురావటం అంతిమ యాత్ర, అంత్యక్రియలు వరకు దగ్గరుండి పర్యవేక్షించారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.

# మాజీ కౌన్సిలర్ కు ఎమ్మెల్యే నివాళులు



**నాచారం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మల్లాపూర్ డివిజన్ 13 వార్డ్ మాజీ కౌన్సిలర్ మత్తల శ్రీరాములు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందడంతో వారి పార్థివ దేహానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# జీలుగు మిల్లిలో జగనన్న సురక్ష



**ఏలూరు/జీలుగుమిల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మండలం వంకవారి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో కే.మంగతాయారు ఎంపీపీ కోర్సపోసమ్మ హాజరయ్యారు. ఎంపీడీవో మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ఎన్నో సంక్షేమపథకాలు, ప్రవేశపెడుతున్నారని, ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆమె అన్నారు. గుండె సంబంధిత వ్యాధులు షుగర్ బిపి వివిధ రకాల వ్యాధులను పరిష్కరిస్తున్నామని ఆమె అన్నారు. వంక వారి గూడెం గ్రామంలో ప్రతి ఒక్కరు కూడా సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ జగనన్న సురక్ష పథకాన్ని ద్వారా నాణ్యమైన వైద్యం అందించడమే తమ లక్ష్యమని ఆమె అన్నారు.జగనన్న సురక్ష ద్వారా వివిధ రకాల వైద్య పరీక్షలు కంటికి సంబంధించిన పరీక్షలు నిర్వహిస్తు న్నామని ఆమె అన్నారు. మందులు పంపిణీ చేస్తున్నామని అని అన్నారు, ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి, డాక్టర్ లావణ్య, హెల్త్ డిపార్ట్మెంట్ శ్రీనివాస్, సిబ్బంది, చెన్నకేశవ ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, సచివాలయ సిబ్బంది వాలంటీర్స్ సర్పంచ్, సెక్రెటరీ కాజా బాబు పాల్గొన్నారు

# తూప్రాన్ లో డ్రైనేజీ పనులు పూర్తి చేయాలి



**తూప్రాన్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** గతంలో చేపట్టిన అండర్ డ్రైనేజీ డ్రైనేజీ, సిసి రోడ్ల పనులను తక్షణమే పూర్తి చేయాలని మున్సిపల్ ప్రజలు ఆవేదన వ్యక్త పరిచారు. గత కొంతకాలంగా తూప్రాన్ మున్సిపల్ మహంకాళి వీధిలో అండర్ డ్రైనేజీ పనుల నిర్మాణం కోసం కాలువను తీసి సిమెంట్ మ్యాన్ హోల్స్ వేయడం జరిగింది. కానీ.. ఈ రహదారి గత కొంతకాలం నుండి నిలిచి పోయిందని రాక పోకలకు ఇబ్బందులు ఏర్పడు తున్నాయని వివరించారు. మున్సిపల్ ఉన్నత అధికారులు దీనిపైన దృష్టిని కేంద్రీకరించి అండర్ డ్రైనేజీ అసంతృప్తితో ఉన్న సిసి రోడ్డు నిర్మాణాలను తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్స్ ద్వారా పనులను చేపట్టి పూర్తి చేయాలని కోరారు. ముఖ్యంగా శ్రీ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవస్థానంలో అమ్మవారికి పట్టణంలోని మహిళలు పూజలు అర్చనలు చేసే ముఖ్య రహదారిగా, ప్రతి మంగళవారం అంగడిని నిర్వహించే కేంద్రంగా ఉన్న ఈ వీధి పరిస్థితి అధ్వానంగా మారిందని సంబంధిత కాలనీవాసులు దుకాణ దారులు వారి ఆవేదనను వెలిబుచ్చారు. అయితే ఇది ఇలా ఉంటే తూప్రాన్ మున్సిపల్ పరిస్థితిని గమనిస్తే కొంతకాలం నుండి ప్రజా ప్రతినిధుల పరిపాలన విధానం స్తబ్దతతో ఉండడంతో జిల్లా ఉన్నత అధికారులు దీనిపై ప్రత్యేక శ్రద్ధ చూపి పనులపై చర్యలు చేపట్టాలని పట్టణ వాసులు కోరారు.

# ఆసుపత్రిలో రోగులను పరామర్శించిన రాజశ్రీ



**కోరుకొండ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కోరుకొండ మండలం జంబుపట్నం గ్రామానికి చెందిన జక్కంపూడి సీత చెయ్యి ఫ్రాక్చర్ అయ్యి రాజ మహేంద్రవరం సాయి ఆస్పత్రి నందు చికిత్స పొందుతున్న ఆమెను జక్కంపూడి రాజశ్రీ పరామర్శించారు. కోరుకొండ మండలం కనుపూరు గ్రామానికి చెందిన ఇల్లపు సాయి మణికంత జ్వరము బ్లడ్ ఇన్ఫెక్షన్ తో రాజమహేంద్రవరం కిఫి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న అతనిని జక్కంపూడి రాజశ్రీ పరామర్శించారు. కోటి గ్రామానికి చెందిన సుంకర లక్ష్మణ్, వరదు సత్తి రామారావు బొల్లినేని హాస్పిటల్ నందు ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించు కున్న నేపథ్యంలో వారిని పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. నరసాపురం గ్రామానికి చెందిన మరుకుర్తి త్రిమూర్తులు ఇటీవల కాలంలో జరిగిన ప్రమాదం లో గాయపడి కాలర్ బోన్ సంబంధించిన ఆపరేషన్ రాజ మహేంద్రవరం సాయి ఆస్పటల్ నందు చేయించుకుని కోలుకుంటున్న అతనిని జక్కంపూడి రాజశ్రీ పరామర్శించారు. రాజానగరం మండలం తోకాడ గ్రామానికి సంబంధించిన పసుపులేటి గంగాభవాని మెదడులో రక్తం గడ్డ కట్టడంతో రాజమహేంద్రవరం సాయి హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న ఆమెను జక్కంపూడి రాజశ్రీ ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు.

# ప్రతి తల్లి తమ బిడ్డలను.. ధర్మ వీరులగా మలచాలి

**సత్పురుషులు నడిచిన బాటలోనే నడుద్దాం**
**ఘనంగా గీతామందిరం 11వ వార్షికోత్సవం**



**కర్నూలు/పత్తిపాడు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ప్రపంచంలో ఈ దేశానికి ఒక విశిష్టమైన స్థానం ఉన్నదని, దానికి కారణం ఈ దేశపు సాంస్కృతిక పరంపరనే నని, అటువంటి గొప్ప సాంస్కృతిక పరంపరను కాపాడుకోవాలని ఉరవకొండ గవిమఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ డాక్టర్ కరిబసవ రాజేంద్ర మహా స్వామి పిలుపునిచ్చారు. పత్తికొండ మండలం, పెద్ద హుల్తి గ్రామంలో వెలసిన శ్రీ రాజయోగానంద గీతా మందిరం 11వ వార్షికోత్సవం సందర్భంగా వివిధ పీఠాధిపతులు మఠాధిపతులతో ధార్మిక సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న స్వామీజీలు మాట్లాడుతూ మహాపురుషులు నడిచిన బాటలోనే మనం నడవాలని లత్తవరం ఉమామహేశ్వర పీఠాధ్యక్షులు శ్రీ ప్రణవానందగిరి స్వామి ఉద్బోధించారు. చాగలమర్రి వేదాంత ఫౌండేషన్ శివరామానంద ఆశ్రమం శ్రీ అభినవ శంకరానంద గిరి స్వామి మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణకు ప్రతి వ్యక్తి కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాయదుర్గం శ్రీ రాజవిద్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీ వాసుదేవానంద స్వామి మాట్లాడుతూ కలియుగంలో సంఘటన శక్తి ఏదైనా సాధించగలదన్నారు. కొక్కెరచేడు శ్రీ శంకరానందగిరి ఆశ్రమ నిర్వాహకురాలు గురు చరణానంద గిరి మాట్లాడుతూ సనాతన ధర్మ రక్షణ ద్వారా మాత్రమే సమాజంలో శాంతి సుస్థిరతలు నెలకొంటాయని చాటారు. విశాఖపట్నం అనాధీశ్వరాలయం స్వామిని శ్రీ శివానందమాతాజీ మాట్లాడుతూ ప్రతి తల్లి తమ బిడ్డలను ధర్మ వీరులగా మలచాలని పిలుపునిచ్చారు. రాయచూరు జిల్లా, శ్రీ శంకరాచార్యుల మఠం పీఠాధిపతులు శ్రీ శివరామానంద భారతి స్వామి మాట్లాడుతూ గ్రామ గ్రామాన ధార్మిక జ్యోతులు వెలిగించాలన్నారు. శ్రీ మధుమహేశ్వర గురుపరంపర పీఠాధిపతులు శ్రీ రాజయోగానంద గీతా మందిరం, శ్రీనివాసాచార్య స్వామి ఆధ్వర్యంలో యం.కారుమంచప్ప, బి.భీమలింగారెడ్డి, యు. గోవిందరాజులు ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా శుక్రవారం గోపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ వాలెంటైన్.. మార్చి ఒకటిన చిత్రం విడుదల



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా మిస్ వరల్డ్ బాలీవుడ్ నటి మానుసి చిల్లర్ హీరోయిన్ గా శక్తి ప్రతాప్ సింగ్ దర్శకత్వంలో భారతీయ హిస్టారికల్ యాక్షన్ థ్రిల్లర్ సినిమా ఆపరేషన్ వాలెంటైన్లిచిత్రం ప్రమోషన్ లో భాగంగా చిత్ర యూనిట్ శుక్రవారం బీచ్ రోడ్ లో గల పార్క్ హెూటల్లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొన్నారు. హీరో వరుణ్ తేజ్ మాట్లాడుతూ, మార్చి ఒకటో తేదీన విడుదల అవుతుంది అని పేర్కొన్నారు. విజయవాడ, విశాఖ నగరాల్లో చిత్ర ప్రమోషన్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. 2019 ఫిబ్రవరి లో పుల్వామ ఘటన లో సి ఆర్ పి ఎఫ్ జవాన్లు మరణించడం, కోవర్ట్ ఆపరేషన్ సక్సెస్ తెరకెక్కించాము అన్నారు. భారత్ – పాకిస్థాన్ దేశాల మధ్య దాదాపుగా 50 ఏళ్ల తరువాత జరిగిన వార్ వెనుక వున్న నిజమైన కథ, సి ఆర్ పి ఎఫ్ జవాన్ల మృత్యువాత పడటం కథ, కథనం తో రూపొందిన చిత్రం అని ఆయన వివరించారు. ఎయిర్ ఫోర్స్ నేపథ్యంలో కొత్త బ్యాక్ డ్రాప్ కథతో సైనికుల త్యాగం ప్రజలకు తెలిసేలా తీసిన ఈ సినిమా తెలుగు, హిందీ భాషల్లో విడుదల అవుతుంది అన్నారు. ఇది దేశభక్తి ప్రతిభబించే సినిమా అన్నారు. సినిమా పాకిస్థాన్ లో గల బాల కోట స్థావరాల మీద దాడులు చిత్రంలో చూపించామని వివరించారు.

# వేదం బ్యాట్ మెంటన్ అకాడమీ విద్యార్థుల ప్రతిభ



**గోకవరం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గోకవరంలో ఉన్న వేదం బ్యాడ్మింటన్ అకాడమీ కోచ్ జె.సాయి ప్రసాద్ ఆద్వర్యంలో తమిళనాడు రాష్ట్రం చెన్నై నగరం లో జరిగిన అండర్ 9 టు అండర్ 19 ఓపెన్ స్టేట్ టోర్నమెంట్లో పాల్గొని సత్తా చాటారు. అండర్ 9 నుంచి సింగిల్స్ లో పి. సాయిగణేష్,వి. ఉజ్వల కిరీటి, థర్డ్ ప్లేస్ లో నిలిచారు. కె.సత్యదేవ, జి.రాజు ప్రణీత్ ఫోర్త్ ప్లేస్ లో నిలిచారు. అండర్ 11 విభాగంలో సింగిల్స్ లో డి.ప్రవీణ్ చంద్ర, పి. చరణ్ తేజ మూడు నాలుగు స్థానంలో నిలిచారు.అండర్ 11 డబుల్స్ విభాగంలో పి. పవన్ సాయి, ఎ.జీవనరాజ్ ఫైనల్కి చేరుకొని,రెండో స్థానంలో నిలిచారు.పి.సాయి గణేష్ చరణ్ తేజ మూడో స్థానంలో నిలిచారు. డి.ప్రవీణ్ చంద్ర, ఎం.రిషి నాలుగో స్థానంలో నిలిచారు. అండర్ 13 సింగిల్ విభాగంలో ఆర్. దుర్గాప్రసాద్ మూడో స్థానంలో నిలిచాడు. డబుల్స్ విభాగంలో ఆర్. దుర్గాప్రసాద్,డి.ప్రవీణ్ చంద్ర సెమీఫైనల్ కి చేరుకుని మూడో స్థానంలో నిలిచారు. అండర్ 15 డబుల్స్ విభాగంలో ఆర్. దుర్గాప్రసాద్ ఆర్.రాజ్ కుమార్ మూడో స్థానంలో నిలిచారు. అండర్ 17 విభాగంలో డబుల్స్ లోఎస్ ఎ డి గణేష్, రాజ్ కుమార్ రన్నర్స్ గా నిలిచారు. అండర్ 17 సింగిల్స్ విభాగంలో ఎస్.ఏ.డి గణేష్ సెమీఫైనల్ చేరుకుని ఫోర్త్ ప్లేస్ లో నిలిచారు. అండర్ 19 విభాగంలో ఎస్. ఎ.డి గణేష్ ఆర్.రాజ్ కుమార్ డబుల్స్ రన్నర్ గా నిలిచారు. అండర్ 19 సింగిల్స్ విభాగంలో ఎస్. ఎ.డి గణేష్ రన్నర్స్ గా నిలిచాడు.వీరికి వేదం బ్యాడ్మింటన్ అకాడమీ ఆద్వర్యంలో గ్రామ పెద్దల చేతులు మీదుగా షీల్డు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పులపర్తి బుజ్జి, రిటైర్డు ఆచార్యులు సి.హెచ్ వెంకట్రావు,రిటైర్డు లైబ్రేరియన్ పి. పాపరావు, పోసిన సత్తిబాబు,సీనియర్ ఆల్ రౌండ్ ప్లేయర్ ఆలిషా, మండిగ గంగాధర్,యూత్ లీడర్ లంక హరిబాబు అంజనీ రెస్టారెంట్ అధినేత వీరబాబు గోపి,కుమార్, ప్రేమకుమార్ హరినాథ్, దొరబాబువిద్యార్థుల తల్లి తండ్రులు పాల్గొన్నారు.


# సిద్ధం సభలో జర్నలిస్ట్ కృష్ణపై దాడి

**ఖండించిన జనసేన జిల్లా కార్యదర్శి నాజీర్**




**చంద్రగిరి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి ఎం.నాజీర్ ఆధ్వర్యంలో,పాకాల మండల అధ్యక్షుడు తలారి గురునాథ్ అధ్యక్షతన మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు.జనసేన పార్టీ ఉమ్మడి చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎం.నాజీర్ మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో జర్నలిస్ట్ ల పైన రాష్ట్రంలో దాడులు రోజురోజుకి పెరిగి పోతున్నాయి.ఈ రాష్ట్రంలో అభివృద్ధి ఉందా అంటే లేనే లేదు అభివృద్ధి తప్ప అవినీతి ఉందని ఆరోపించారు.అభివృద్ధి తప్ప అన్యాయం ఉందని,గొంతెత్తి ప్రశ్నించిన గొంతుల్ని నొక్కెడం తెలుసు,తప్పుడు కేసులు బనాయించడం తెలుసు,ప్రస్తుతం ఆంధ్రరాష్ట్రం రాజధాని లేని రాష్ట్రంగా నిలిచి పోవడానికి కారణం ఈ ప్రభుత్వమేనని పేర్కొన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా,ఎక్కడ ఏమి జరిగిన బాహ్య ప్రపంచానికి తెలియచేసే వాడే జర్నలిస్ట్ అటువంటి వారిపై దాడిని చంద్రగిరి నియోజకవర్గం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.జనసేన పార్టీ పాకాల మండల అధ్యక్షుడు గురునాథ్ మాట్లాడుతూ ఎప్పుడు ఏ ప్రభుత్వంలో జర్నలిస్ట్ లపై,ప్రజల పై జరగనటు వంటి దాడులు ఇప్పుడు ఈ ప్రభుత్వంలో జరుగుతున్నాయి, రాష్ట్రంలో ఎక్కడ చుసిన జగన్ సిద్ధం అనే బ్యానర్ లు కట్టారు.మీరు దేనికి సిద్ధం జర్నలిస్ట్ లపై దాడులు చేయడానికి సిద్ధమా, ప్రజలని భయబ్రాంతులకు గురిచేయడానికా అని ప్రశ్నించారు. చంద్రగిరి నియోజకవర్గంలోఎమ్మెల్యేజర్నలిస్ట్లనుఇంటికిపిలిపించిమరి బెదిరిస్తున్నా రనని ఆరోపించారు. విలేకరి కృష్ణపై దాడిని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలోజిల్లాకార్యదర్శి ఎం.నాసీర్,పాకాల మండలం అధ్యక్షులు గురునాథ్తలారి,పాకాల మండల ప్రధాన కార్యదర్శి రహంతుళ్ళ,కార్యదర్శి షాజహాన్ మస్తాన్,కార్యాలయ ఇంచార్జి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ల టెక్ టీం ఆపరేటర్లకు శిక్షణ



**నారాయణపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల టెక్ టీమ్ ఆపరేటర్స్, స్టేషన్ రైటర్స్ కి వర్టికల్ ఇంచార్జ్ ఎస్ఐ ఎండి నవీద్ దూరదృశ్య మధ్యమం ద్వారా ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ తెలంగాణ పోలీస్ శాఖ ఉపయోగించే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం గురించి క్షుణ్ణంగా తెలుసుకుని వాటిని సమర్థవంతంగా ఉపయోగించడంలో వివిధ వర్టికల్ అధికారులకు సహకరిస్తూ అవసరమైన సందర్భాల్లో వారికి ఆప్స్ నిర్వహణ విషయంలో శిక్షణ ఇస్తూ సాంకేతికతను వాస్తవిక పరిస్థితులను అనుగుణంగా, ప్రతి వర్టికల్ అధికారి తన విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి ఉపయోగపడేటట్లుగా వాడటంలో అనుసంధాన కర్తగా ఉండాలని అంతేకాకుండా వివిధ స్థాయిలలో సాంకేతిక సమస్యలను తొలి దశలోనే గుర్తించి పరిష్కరిస్తూ స్టేషన్కు చెందిన నేర సమాచారాన్ని సీసీటీఎన్ఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సావంకేతికంగా నూతన విషయాలను తెలుసుకొని ప్రభావంతంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. నూతన సాంకేతిక విషయాల పై శిక్షణ ద్వారా ఎప్పటికప్పుడు అవగాహన పెంచుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే మరణం బాధాకరం

**ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి**



**ఉప్పల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** అతిపిన్న వయసులో ఎమ్మెల్యేగా ప్రజామన్ననలు పొందిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సోదరి లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందడం ఎంతో బాధాకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. గత ఏడాది స్వర్గస్తులైన సాయన్న జ్ఞాపకాలు చెదిరిపోక ముందే సోదరి లాస్య నందిత హఠాత్మరణం చెందడం ఎంతగానో కలచి వేసిందన్నారు. లాస్య నందిత మృతిపట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే లతో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కలిసి సంతాపం వ్యక్తం చేశారు.

# పంచాయతీ కార్యదర్శులు.. అందుబాటులో ఉండాలి



**నారాయణపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ధన్వాడ ఎంపీడీవో సాయి ప్రకాష్ శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మండల పరిధిలోని గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యదర్శిలు ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు వీధులు నిర్వహించాలని ఎంపీడీవో సాయి ప్రకాష్ తెలియజేశారు. గ్రామాల ప్రజల నుంచి ఫిర్యాదులు లేకున్నా ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇందులో నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అత్యవసర సమావేశం ఉన్నప్పుడు ఎంపీడీవో కు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వృద్ధురాలిని బెదిరించి బంగారం చోరీ

**దుండగుల కోసం పోలీసుల గాలింపు**

**ఉప్పల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో వృద్ధురాలు మెడలోని బంగారం అభరణాలను దుండగులు దోచుకెళ్లిన ఘటన ఉప్పల్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉప్పల్ డివిజన్ హనుమాన్ సాయి నగర్ లో రమాదేవి (62) అనే మహిళ ఒక అపార్ట్మెంట్ లో నివసిస్తుంది. ఆమె ఇంటికి ఇద్దరు వ్యక్తులు వచ్చి మేము డబుల్ బెడ్ రూమ్స్ ఇళ్లకు సంబంధించిన అధికారులమని కింద కారులో ఆఫీసర్స్ ఉన్నారని చెప్పారు. కారులో రమాదేవి అనే మహిళను తీసుకెళ్ళి నాగోల్ మెట్రో స్టేషన్ సమీపంలో కారును ఆపి మారణాయుధాలతో భయపెట్టి పుస్తెల తాడు, చెవి కమ్మలు, చేతి రింగ్ మొత్తం 8 తులాల బంగారం దుండగులు దోచుకెళ్లారు.రమాదేవి ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దుండగుల కోసం గాలిస్తున్నారు.

# ఫీల్ గుడ్ మూవీ.. సిద్దార్థ రాయ్ చిత్రం విడుదల



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** శ్రీ రాదా దామోదర స్టూడియో బ్యానర్లో విహన్ ఆండ్ విహిన్ క్రియేషన్స్ యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా తన్వి నెగీ హీరోయిన్ గా ఏశస్వి దర్శకత్వంలో సిద్దార్థ్ రాయ్ చిత్రం విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేశారు. హీరో హీరోయిన్ దర్శకుడు ప్రేక్షకుల మధ్య న్యూ కాలనీ శ్రీ కన్య సినిమా హాల్లో శుక్రవారం ఉదయం ఆట చిత్రాన్ని తిలకించారు. ఈ సందర్భంగా హీరో దీపక్ సరోజ్ మీడియాతో మాట్లాడారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే రీతిలో వుంది అన్నారు. ఒక అర్జున్ రెడ్డి, ఓక యానిమల్ సినిమాతో పోలుస్తున్నారు. తనలో వున్న నటన ప్రదర్శించే పాత్ర దొరికనందుకు సంతోషంగా ఉందని అన్నారు. తొలిరోజే సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది అన్నారు. విజయ వాడ, గుంటూరు తదితర అన్ని ప్రాంతాల నుంచి ప్రేక్షకుల ఫీడ్ బ్యాక్ పాజిటివ్ గా రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మొదటి కాపీ చూసిన తరువాత మా నమ్మకం నిజమైంది అన్నారు. హీరోయిన్ తన్వినెగి మాట్లాడుతూ, ప్రేక్షకుల మధ్య సినిమా చూడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# హయత్ నగర్ సీఐగా రామకృష్ణ



**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** సాధారణ మార్పుల్లో భాగంగా రాచకొండ కమిషనరేట్ వనస్థలిపురం ఏసీపీ పరిధి హయత్ నగర్ నూతన స్టేషన్ హౌస్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణ. బాధ్యతల్లో ఉన్న సీఐ బదిలీపై మహేశ్వరం వెళ్లారు. హయత్ నగర్ నూతన సీఐని కలిసి శుభాకాక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి. ఈ సందర్భంగా కార్పొరేటర్ కళ్లెం మాట్లాడుతూ క్రితంలో బాధ్యతలు నిర్వహించిన సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు నిరంతరం బాధ్యతతో వ్యవహరించారని గుర్తు చేశారు. డివిజన్ పరిధి రోజు రోజుకు విస్తరిస్తూ వ్యాపార సముదాయాలు నివాస స్థలాలతో రద్దీగా మారి పలు సమస్యలు ఉత్పన్నమౌతున్నాయన్నారు. స్థానిక ప్రజల సమస్యల పరిష్కారంలో నిరంతరంరం అప్రమత్తంగా బాధితుల పట్ల స్నేహపూర్వకంగా ఉంటూ పటిష్టమైన ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థ కోసం కృషి చేస్తారని ఆశిస్తున్నట్లు నవజీవన్ రెడ్డి కోరారు. మర్యాద పూర్వక కార్యక్రమంలో భాజపా మల్కాజి గిరి పార్లిమెంట్ జాయింట్ కన్వీనర్ బండారి భాస్కర్ బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పారంద మహేష్ పల్లె నర్సింహా రెడ్డి పాల్గొన్నారు.

# సంగారెడ్డి సదాశివ పేటపై కాంగ్రెస్ నజర్

### మార్చి ఏడవ తేదీన అవిశ్వాసంపై బలపరీక్ష



**సంగారెడ్డి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగనే ఆయా మున్సిపాలిటీలల్లో అవిశ్వాసం పక్రియాలు వేగవంతం అయ్యా యి.సంగారెడ్డి సదాశివపేట మున్సిపాలిటీలలో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు ఉన్నారు. బి అర్ ఎస్ పార్టీ కి చెందిన మహిళా చైర్మన్లు పదవులలో ఉన్నారు.చైర్మన్లు పనితీరు నచ్చటం లేదని తోటి కౌన్సిల్ సభ్యులు అవిశ్వాసం పెట్టారు.కౌన్సిల్ చైర్మన్లు సభ్యులకు సహకరించడం లేదనే నెపంతో వారిని పదవుల నుంచి తప్పించెందుకు అవిశ్వాసాలు పెట్టారు.జిల్లా కలెక్టర్లు అవిశ్వాసం పై వినతులు సమర్పించారు. మున్సిపాలిటీల కౌన్సిల్ సభ్యులు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అవిశ్వాస పక్రియల పై దృష్టి పెట్టడంతో ఆ పక్రియ ముందుకు సాగుతోంది.కానీ స్థానిక ఎమ్మెల్యే బి అర్ ఎస్ పార్టీ కి చెందిన చింతా ప్రభాకర్ ఉన్నారు.మిగిత మున్సిపాలిటీ లల్లో కాంగ్రెస్ తన పంతం నెగ్గించుకుంది.రాష్ట్రంలో రెండు నెలల వ్యవధిలో అధిక మున్సిపాలిటీలల్లో కాంగ్రెస్ పార్టీ చైర్మన్లు అవిశ్వాసం లో నెగ్గారు. బి అర్ ఎస్ పార్టీకి మెజార్టీ సభ్యులు ఉన్న కాంగ్రెస్ పార్టీ వారికే మద్దతు నిస్తున్నారు.దీంతో బి అర్ ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం కను మరుగవుతుంది. ప్రజలతో గెలుపు సంబరాలు చేసుకొన్నారు. నేడు ప్రజలతో చర్చించ కుండానే అవిశ్వాసలు పెడుతున్నారు. ప్రజల ఓటు విలువ పక్కన బెట్టి తమ సొంత ఎజెండాతో ముందుకు పోతున్నారు. ఛైర్మెన్ సిటు తమకే అని ప్రచారం చేసుకుంటున్నారు. తన మద్దతు దారులతో క్యాంపు రాజకీయాలు జరుపుతున్నారు. సంగారెడ్డి మున్సిపాలిటీ ఛైర్మన్ అభ్యర్థి బొంగుల విజయలక్ష్మి అవిశ్వాస భల పరీక్ష మార్చి 7 వ తేదీ ఫిక్స్ కావడం మరో అంశం. సదాశివపేట మున్సిపాలిటీ ఛైర్మెన్ పిల్లోడి జయమ్మపై అవిశ్వాసం పెట్టీ తోటి కౌన్సిల్ సభ్యులు 22 మంది అనుకూలంగా ఉండటం తో అవిశ్వాసం నేగ్గారు. కానీ ఛైర్మెన్ ఎవరు అవుతారో తెలియని పరిస్థితి నెలకొంది. స్థానిక ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అండ దండలతో అపర్ణ శివరాజ్ పాటిల్ దక్కుతుందని ప్రచారం. కానీ అతని బి అర్ ఎస్ పార్టీ నాయకులు శివరాజ్ పాటిల్ సతీమణి ఇంక కాంగ్రెస్ పార్టీ కౌన్సిల్ సభ్యురాలుగా ఉంధి.బిఆర్ఎస్ పార్టీ తరపున ఉన్న పిల్లోడి జయమ్మను కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరడంతో ఛైర్మెన్ ఎన్నిక పక్రియ మళ్ళీ మొదటికి వచ్చింది. సంగారెడ్డి లో బోయిని లక్ష్మి తన 22 మంది మద్దతు దారులతో బొంగుల రవి విజయ లక్ష్మీపై అవిశ్వాసం పెట్టారు. మార్చి ఏడు తరికు అవిశ్వాసం బల పరీక్ష తేదీ ఖరారు కావడంతో 27 బి అర్ ఎస్ కౌన్సిలర్ భర్త నాగరాజ్ గౌడ్ 24 మంది కౌన్సిలర్ల తో క్యాంపు రాజకీయాలు మొదలు పెట్టారు. రెండు మున్సిపాలిటిలలో ఛైర్మెన్ పదవి అభ్యర్థి ఎవరనేది ఉత్కంఠగా మారింది. మరో వైపు అధికార పార్టీ ప్రభుత్వం నేతలు చైర్మన్లు తమ పార్టీ అభ్యర్థిలకే దక్కేల అడుగుకు వేస్తోందని సమాచారం. ఇప్పటికే బిఅర్ఎస్ అసమ్మతి సభ్యులును తమ వైపు తిప్పుకునే పనిలో నిమగ్నమైయింది. స్థానిక బిఅర్ ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ సైతం గట్టి పట్టుతో ఉన్నారని తెలస్తోంది. మొత్తం ప్రజా సమస్యలు పరిష్కారం చూపే ఛైర్మన్ రావాలని పట్టణ ప్రజల కోరుతున్నారు.



చిలుకా నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత గురువారం సమ్మక్క సారలమ్మను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎదుల కొండల్ రెడ్డి సుక్క కిరణ్, బాల వాణి,రామానుజం ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామ్ రెడ్డి,బాలు చిన్న తదితరులు పాల్గొన్నారు.

*–చిలుకానగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):*

## విమ్స్ లో సిబిఆర్ఎన్ సెంటర్ ఏర్పాటు



**విశాఖపట్నం రూరల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మెడికల్ విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ నందు కేంద్ర ప్రభుత్వం సెకండరీ లెవెల్ కెమికల్ బయాలజికల్ అండ్ న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) మెడికల్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేసెం దుకు పరిసరాలు సంతృప్తి కరంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సీనియర్ ఆర్డీ అనురాధ అన్నారు. ఆస్పత్రిలోని రిహాబిటీషన్ సెంటర్ వార్డులను కమిటీ సభ్యులు పరిశీలించారు.

## ఎమ్మెల్యే మరణం తీరని లోటు

### సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ ఎం ఎల్ ఏ లాస్య నందిత శుక్రవారం రోడ్డు ప్రమాదం లో మరణించడం పట్ల సికింద్రా బాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆమె మృతి తీవ్ర బాధాకరమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే నందితను కోల్పోవడం విచారకరమని పేర్కొన్నారు. కంటోన్మెంట్ ఎం ఎల్ ఏ దివంగత సాయన్న కుమార్తె గా లాస్య నందిత ప్రజల్లో ముద్ర వేసుకున్నారనిపద్మారావు పేర్కొన్నారు. కార్పొరేటర్‌గాకూడా వ్యవహరించి, సమస్యలతో వచ్చే ప్రజల ఇబ్బందులను పరిష్కరించేందుకు లాస్య నందిత చొరవ చూపేవారని తెలిపారు. దివంగత సాయన్న కుటుంబానికే కాకుండా కంటోన్మెంట్ నియోజకవర్గానికి, తెలంగాణా రాష్ట్రానికి తీరని లోటని పేర్కొన్నారు. లాస్య నందిత కుటుంబ సభ్యులకు తన సంతాపం, సానుభూతిని తెలిపారు.

## మరో అవకాశం ఇవ్వండి: జక్కంపూడి

### గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కోరుకొండ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాజానగరం మండలం శ్రీరాంపురం గ్రామం లో 70 లక్షల రూపాయలతో జలజీవన్ మిషన్ పథకంలో భాగంగా నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంక్ ను,21.80 లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ నీకు భవనం ప్రారంభోత్సవ కార్యక్రమం ఎమ్మెల్యేజక్కంపూడిరాజా చేతుల మీదుగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ ప్రతి క్షణం ప్రజల గురించే ఆలోచించి ప్రభుత్వం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఉన్నారు. ప్రజలకు వంద శాతం సంక్షేమం, అభివృద్ధి అందించాలన్న లక్ష్యంతో జగనన్న ప్ర భుత్వం పని చేస్తోందని జగనన్న ఇచ్చిన హామీలనే కాకుండా,చెప్పని కార్యక్రమాలను సైతం చేశారన్నారు. రఘునాథపురం గ్రామంలో అర్హత ఉన్న వారందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని ఇప్పటికే ని 20వేల మందికి పైగా ఇళ్ల స్థలాలు కేటాయించామని త్వరలోనే అందరికీ అర్హత ఉన్న వారందరికీ అందజేస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో గంగిశెట్టి సోమేశ్వరరావు, వేమగిరి కృష్ణ బోయిడి సుబ్రహ్మణ్యం,గున్నూరి శ్రీను,పలివెల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఓటు కోసం దరఖాస్తు చేసుకోండి

### తహసీల్దార్ వై.వెంకటేష్



**తాండూరు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు యువతి, యువకులు ఓటరుగా పేరు నమోదు చేసుకోవాలని బషీరాబాద్ మండల తహసీల్దార్ వై.వెంకటేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 01, 04, 2024 వరకు 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువతీ, యువకులు ఆన్లైన్ ప్రక్రియ ద్వారా తమ పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఓటరు జాబితాలో పేరు ఉన్నవారు. పేరు, చిరునామా, తదితర అంశాల మార్పులు చేర్పులు చేసుకోవడానికి అవకాశం ఉందని తెలిపారు. వీరు సైతం ఆన్లైన్ ప్రక్రియ ద్వారా మార్పులు చేర్పులు చేసుకోవాలని సూచించారు.

# ఎమ్మెల్యే లాస్య నందిత మృతి బాధాకరం



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం అత్యంత బాధాకరం. యువనేతగా, సాయన్న బిడ్డగా, దళిత నాయకురాలిగా ప్రజల అభిమానాన్ని చూడగని కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందిన లాస్య నందిత ఇప్పుదిప్పుడే రాజకీయంగా ఎదుగుతున్న సమయంలో అకస్మాత్తుగా రోడ్డు ప్రమాదంలో మరణించడం ప్రజల హృదయాలను తీవ్రంగా కలిసి వేసిందని మందకృష్ణ మాదిగ అన్నారు.. ఇటీవల కాలంలో సాయన్న మరణించడం ఇప్పుడు లాస్య నందిత కూడా మరణించడం ఆ కుటుంబానికి తీరని శ్లోకాన్ని మిగిల్చిందని, ఇలాంటి బాధాకరమైన పరిస్థితులు ఆ కుటుంబం ఎదురు కావడం ప్రతి ఒక్కరిని మనోవేదనకు గురి చేసిందని, బాధ వ్యక్తం చేశారు. వారి కుటుంబం ఆత్మస్థైర్యంతో మనోధైర్యంతో ఉండాలని కోరుతూ ఆంధ్రాలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెంలో జరుగుతున్న ఎమ్మార్పీఎస్ ముఖ్య సమావేశంలో పాల్గొన్న మందకృష్ణ మాదిగ పత్రికా ప్రకటన ద్వారా సానుభూతి తెలిపారు. లాస్య నందితకు ఎంఆర్పిఎస్ తరపున నివాళులు అర్పిస్తున్నామని, వారి కుటుంభానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామని ప్రతిక ప్రకటన ద్వారా తెలిపారు.

# వైభవంగా సీతారామ చంద్ర స్వామి కళ్యాణం




### శివ పంచాయతన ఆంజనేయ ప్రథమ వార్షికోత్సవం

**కౌడిపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మెదక్ జిల్లా కౌడిపల్లి మండల పరిధిలోని రాజీపేట గ్రామంలో శుక్రవారం ఆంజనేయ స్వామి ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు, గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ అవరణలో స్వామి వారి కళ్యాణం గ్రామస్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామివారిని ఎదుర్కోలు నిర్వహించి గ్రామ మాజీ సర్పంచ్ కాశమ్మ పద్మ, లింగం గౌడ్ దంపతులు, జక్కపల్లి మనెమ్మ యాదయ్య దంపతులు పెళ్లి పెద్దలుగా వ్యవహరించి స్వామివారి కళ్యాణాన్ని గ్రామ పురోహితులు బాపూరావు శర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. హాజరైన భక్తులు స్వామివారి కల్యాణాన్ని తిలకించి కళ్యాణ అనంతరం అక్షితలు వేశారు. కళ్యాణం అనంతరం స్వామి అమ్మవార్ల లడ్డూలను వేలం నిర్వహించగా 45 వేల ఒక వంద రూపాయలకు నరేందర్ చారి నవాబుపేట్ కు, రెండవ లడ్డు 37, 100 గ్రామానికి చెందిన పోచయ్య వేలంలో దక్కించుకున్నారు. ఆలయ ప్రాంగణం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి హాజరై కళ్యాణంలో పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మదన్ రెడ్డికి గ్రామస్తులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మదన్ రెడ్డి మాట్లాడుతూ స్వామివారి కృపా కటాక్షంతో ప్రజలంతా సుభిక్షంగా సుఖశాంతులతో ఉండాలన్నారు. సాయంత్రం గ్రామ పురవీధుల గుండా స్వామివారి పల్లకి ఊరేగింపు ఉంటుందని గ్రామ పెద్దలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ సేవా కమిటీ సభ్యులు మాధవి శివ గణేష్ గౌడ్, గంగరాం గౌడ్, మల్లేష్, కృష్ణ, యాద గౌడ్, మోహన్ గౌడ్ ,అశోక్ గౌడ్ సత్యనారాయణ, శేఖర్ భూషణ్, మాణ గౌడ్, లక్ష్మీనరసయ్య,రాజు,వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు తలెత్తుకునేలా ఎదగాలి

### పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం



**వలిగొండ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** భువనగిరి మండల కేంద్రంలోని అనాజిపురం గ్రామ శివారులోని దివ్య బాల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు ఉత్సవం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల వ్యవస్థాపకులు ఫాదర్ కాట రాజు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని కోరారు. అదేవిధంగా పాఠశాల కరస్పాండెంట్ కాట చిన్నప్ప మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు పదవ తరగతి జీవితానికి తొలి మెట్టు లాంటిదని దానిని నిర్లక్ష్యం చేయకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హరికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు వందశాతం ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం జరిగింది. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాలలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ప్రభాకర్, జ్యోతి శ్రీనివాస్, నరేష్ కుమార్, సుందరి, మోక్ష, మరియదాస్, రమాదేవి, సంధ్యారాణి, అనిత పీఈటీలు రాము, మహేశ్వరి తదితరులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా జరుపుకోవడం జరిగింది.

# ఉప్పల్ లో నేడు బీజేపీ విజయ సంకల్ప యాత్ర




**నాచారం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దేశం వ్యాప్తంగా బిజెపి నెత్రుత్వంలో సాగుతున్న విజయ్ సంకల్ప్ యాత్ర అనగా 24 వ తేదీన మన ఉప్పల్ నియోజకవర్గం పరిధిలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా ఈ రోజు మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గోపాల్ గౌడ్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికలల్లో తెలంగాణాలోని మొత్తం 17 స్థానాలను బిజెపి గెలుచుకొనుంది. అందులోను మల్కాజ్గిరి పార్లమెంట్ స్థానాన్ని అత్యధిక మెజారిటీతో గెలిపించి మోదీకి కానుకగా ఇస్తామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీలను ప్రజలు నమ్మే ప్రసక్తే లేదన్నారు,ప్రజలంతా మోడీ వైపు చూస్తున్నారు. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వ ఏర్పాటుకు మొదటి విజయాన్ని తెలంగాణా నుండి ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిగంటి రాంప్రదీప్,ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ దేవసాని బాలచందర్, గొరిగే కృష్ణ, డివిజన్ అధ్యక్షుడు మల్క ప్రకాష్, ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్, పాదం వెంకటేష్ లింగం బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



అబ్దుల్లాపూర్ మెట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ గా ఇటీవలే భాద్యతలు స్వీకరించిన ఎస్.సైదయ్యను రంగారెడ్డి జిల్లా ఎన్ ఎస్ యుఐ కార్యదర్శి మెరుగు సందీప్ యాదవ్, ప్రతీక్ యాదవ్, సోను, రాజు యాదవ్ ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందనలు తెలిపారు.

*–అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):*

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా సుధీర్



**రామడుగు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి ఆదేశాల మేరకు రామడుగు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన ముచ్చె సుధీర్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ తెలిపారు. ఈ మేరకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేతుల మీదుగా రామడుగు మండల కేంద్రంలో సుధీర్ కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి కష్టపడి పని చేయలని, పూర్తి సమయాన్ని వెచ్చించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు బొమ్మరవేణి తిరుపతి ముదిరాజ్, రామడుగు ఎంపీటీసీ తిరుమల, వన్నారం ఎంపీటీసీ జవాజి హరీష్, దేశరాజు పల్లి తాజా మాజీ సర్పంచ్ కోల రమేష్, గోపాలరావుపేట తాజా మాజీ సర్పంచ్ కర్ర సత్య ప్రసన్న రెడ్డి, జిల్లా నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్, దుర్గం సాయి తదితరులున్నారు.

## మొక్కులు చెల్లించుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి



**రామడుగు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రామడుగు మండల కేంద్రంలో తాటివనంలో వెలిసిన సమ్మక్క సారలమ్మ దేవతలకు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం కోయ పూజారులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సమ్మక్క సారలమ్మలకు బంగారం(బెల్లం) సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యంను కమిటీ నిర్వాహకులు ఘనంగా సన్మానించి అమ్మవార్ల ప్రసాదాన్ని అందించారు. వారి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మరవెని తిరుపతి ముదిరాజ్, వైస్ ఎంపీపీ పూరేళ్ల గోపాల్ గౌడ్, ఎంపీటీసీ బొమ్మరవెని తిరుమల, సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్, పులి ఆంజనేయులు, కర్ణ శీను, పురెళ్ళ మనోజ్, అనుపు రం వెంకటేష్ తదితరులు ఉన్నారు.



హయత్ నగర్ నూతన ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన రామకృష్ణను శుక్రవారం పెద్దఅంబర్ పేట్ మున్సిపల్ ఛైర్ పర్సన్ చెవుల స్వప్న చిరంజీవి, కౌన్సిలర్‌లు బొర్ర అనురాధ సురేష్, మోతే మనెమ్మ రామలింగం ఇన్స్పెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

*–అబ్దుల్లాపూర్ మెట్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):*

## ఎమ్మెల్యే మృతి బాధాకరం: అరికెపూడి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఎంతో భవిష్యత్తు కలిగిన కంటోన్మెంట్ యువ ఎమ్మెల్యే, స్వర్గీయ మాజీ ఎమ్మెల్యే సాయన్న కుమార్తె లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో అకాల మృతి చెందటం ఎంతో బాధాకరమన్నారు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ.ఆమె మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందిత తండ్రి స్వర్గీయ సాయన్నతో నాకు సన్నిహిత సంబంధం ఉండేదని,ఆయన గత ఏడాది ఇదే నెలలో స్వర్గస్థులవడం, నందిత కూడా ఆకస్మికంగా ఫిబ్రవరి నెలలోనే మృత్యువాత పడడం అత్యంత విషాదకరమన్నారు. ఎంతో గొప్ప రాజకీయ భవిష్యత్ ఉన్న యువ ఎమ్మెల్యే రోడ్డు ప్రమాదంలో మరణించడం తీవ్ర విషాదమని,ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని, ఆమె కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

## సమ్మక్కకు మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే

### అభివృద్ధి బాటలో ధర్మారం: అడ్లూరి



**ధర్మపురి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని ధర్మారం మండలం ధర్మారం, నంది మేడారం గ్రామాలలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పర్యటించారు.ఆయా గ్రామాలలో శ్రీ సమ్మక్క సారలమ్మ గద్దెలపై కొలువు దీరిన వనదేవతలకు విప్ లక్ష్మణ్ కుమార్ బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సమ్మక్క సారక్క ఆశీస్సులతోనే పునర్జన్మ లభించిందని విప్ అన్నారు.సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి కోసం డిఎంఎఫ్ నిధులు ఆరు లక్షల 20 వేల రూపాయలతో విద్యుత్ స్తంభాలు వైర్లు మంజూరయ్యాయని విప్ అడ్లూరి తెలిపారు.ఏలాంటి సమస్యలు ఉన్న అభివృద్ధి చేస్తానని విప్ అన్నారు.ఆ వనదేవతల దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నామన్నారు. నంది మేడారంలో కాంగ్రెస్ నాయకులు మణిశర్మ విప్ లక్ష్మణ్ కుమార్ కు స్వాగతం పలికి శాలువాతోఘనంగా సన్మానించారు.భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సకల సౌకర్యాలు కల్పించామని విప్ కు తెలిపారు.అడ్లూరి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ కొడాలి అంజన్న, మాజీ ఏఎంసీ చైర్మన్ కొత్త నరసింహులు, నాయకులు దేవి జనార్ధన్,కాడే సూర్యనారాయణ,మణిశర్మ,జాతర కమిటీ చైర్మన్ లు తిరుపతి, సత్తయ్య, కోశాధికారి ఒరెం చిరంజీవి, ఉత్తం రాజయ్య, అరిగెల లింగయ్య, కట్ట సతీష్, మగ్గిడి తిరుపతి, అరిగే నరేష్ మందపల్లి మల్లేష్, కన్న లక్ష్మణ్, శ్రీనివాస్ పరమేష్ ప్రణయ్ కుమార్ పాల్గొన్నారు.

## భూ వివాదంలో మహిళకు గాయాలు



**జీలుగుమిల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మండలంలోని పి అంకంపాలెం గ్రామంలో మరోసారి భూవివాదం శుక్రవారం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వర్ధిని భాను 70 సంవత్సరాలు కి గ్రామంలో సర్వే నెంబర్ 47/1 ,47/2 లో ఏడెకరాల భూమి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు తప్పుడు దృక్పత్రాలతో ఈ భూమి మాది అని భూమిలో ఉన్న భానుపై దాడి చేశారు. ఈ దాడిలో ఆమెకు గాయాలయ్యాయి. దీనితో జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స అందించక మెరుగైన వైద్యం కొరకు జంగారెడ్డిగూడెం ఏరియా హాస్పిటల్ కు 108 వాహనం తరలించారు. ఈ సంఘటన పద్యంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు బొరగం వెంకటలక్ష్మి బిజెపి పార్టీ జిల్లా కార్యదర్శి చాట్రా తిప్రసాద్ భానును పరామర్శించి భూ వివాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

# సంక్షేమం అంటేనే నరేంద్ర మోడీ

### అభివృద్ధి అంటేనే బిజెపి సర్కార్

### బీజేపీ శాసన సభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి

**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దేశ అభివృద్ధి ,అణగారిన వర్గాల అభివృద్ధి మోదీ ప్రభుత్వంతోనే సాధ్యమని బిజెపి శాసనసభాపక్ష నేత ఏ.మహేశ్వర్ రెడ్డి అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని నానక్ రామ్ గూడ నుండి మియాపూర్ ఆల్విన్ కాలనీ చౌరస్తా వరకు జరిగిన రోడ్ షో అలాగే హఫీజ్ పేట్ డివిజన్ ఆల్విన్ కాలనీలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ముఖ్య అతిథిగా శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేవెళ్ల మాజీ పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ ఇంఛార్జి మల్లారెడ్డి, ప్రబారి శ్రీనివాస్,అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్ర రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, బిజెపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి దేశ వ్యాప్తంగా చేపట్టిన విజయ సంకల్ప యాత్రల్లో భాగంగా తెలంగాణలో ఐదు యాత్రలు జరుగుతున్నాయని ఇందులో వేలాదిగా ప్రజలు,యువత, రైతులు తరలి వస్తున్నారని అన్నారు.దేశ అభివృద్ధి అణగారిన వర్గాల





అభివృద్ధి మోడీ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. మోడీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల పట్ల ప్రజల నుండి మంచి స్పందన లభిస్తుందన్నారు.గత ప్రభుత్వం చేసిన మోసాలు మళ్ళీ కాంగ్రెస్ చేసిన మోసాలు ప్రజలు ఇంకా మర్చి పోలేదన్నారు. ప్రజలు కుటుంబ పార్టీలను నమ్మరని, ప్రజలు రామరాజ్యం రావాలని కోరుకుంటున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్రంలో మళ్ళీ మోడీ ప్రధాన మంత్రి కావాలని ప్రజలు కోరుకుంటున్నారని, మూడవ సారి మోడీ ప్రధాని కావడం ఖాయమన్నారు. ముఖ్యంగా తెలంగాణా నుండి అత్యధిక సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమం రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు,డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

## బాగ్ అంబర్ పేట్ బిజెపి కార్యవర్గ సమావేశం

**బాగ్ అంబర్ పేట్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** బాగ్ అంబర్ పేట్ డివిజన్ భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సమావేశం భరత్ నగర్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. ఈ సమావేశంలో అంబర్ పేట్ అసెంబ్లీ ప్రబారి అంజన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశం కోసం ధర్మం కోసం ఎల్లవేళలా కృషి చేసే భారతీయ జనతా పార్టీలో కార్యకర్తలుగా పనిచేయడం ఎంతో గొప్ప విషయం అన్నారు. పార్టీ ఏమిచ్చినా ఇవ్వక పోయినా పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తారని, కానీ ఇతర పార్టీలలో ఈ విధమైన కార్యకర్తలు కనిపించరని పేర్కొన్నారు. మార్చి 1వ తేదీ అంబర్ పేట నియోజకవర్గంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయడానికి బూత్ వారి సమావేశాలు నిర్వహించుకొని, బిజెపి సాధారణ సభ్యత్వం పొందిన ప్రతి ఒక్కరిని ప్రజలను విజయ సంకల్ప యాత్రలో పాల్గొనే విధంగా చూడాలని కోరారు. డివిజన్ బిజెపి అధ్యక్షుడు చుక్క జగన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సికింద్రాబాద్ పార్లమెంటు ప్రబారి చంద్రశేఖర్, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ప్రధాన



కార్యదర్శి కృష్ణ గౌడ్, అధికార ప్రతినిధి అజయ్ కుమార్, నగర ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి అచ్చిని రమేష్, అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్ రాజు ,రాష్ట్ర నాయకులు గోవర్ధన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శులు కోదూరి సురేష్ కుమార్, రోహిత్ రాజ్ గౌడ్, మాజీ కార్పొరేటర్ అడప చంద్రమౌళి, సీనియర్ నాయకులు ఈఎస్ ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 27న.. గ్రేటర్ జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీ సమావేశం

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటీవ్ హౌసింగ్ సొసైటీ సర్వసభ్య సమావేశం ఈనెల 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభలో జరుగుతుందని సొసైటీ అధ్యక్షుడు మామిడి సోమయ్య, కార్యదర్శి బొల్లం శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని, టీ జేఏసీ నాయకులు ప్రొఫెసర్ కోదండరాం,



రిజిస్ట్రార్ ఆఫ్ సొసైటీస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వివిధ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పని చేస్తున్న దాదాపు వెయ్యిమంది జర్నలిస్టులు సొసైటీలో సభ్యులుగా ఉన్నారని, 2008 లో ఏర్పడిన ఈ సొసైటీలో ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులు సభ్యత్వం పొంది గత పదిహేను సంవత్సరాలుగా ఇళ్ళస్థలాల కోసం ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఇళ్ళస్థలాల కోసం పలు మార్లు ప్రభుత్వాన్ని కోరినప్పటికీ సొసైటీ సభ్యులైన జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇవ్వకుండా తీవ్ర జాప్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జర్నలిస్టులను కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, తెలంగాణ ఉద్యమానికి, ప్రత్యేక రాష్ట్ర సాధనకు జర్నలిస్టులను వాడుకున్న కేసీఆర్... అధికారంలోకి వచ్చిన తర్వాత పదేళ్ళుగా పట్టించుకోలేదని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ప్రజా పాలన లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అయినా జర్నలిస్టులకు న్యాయం చేయాలని,తమ గ్రేటర్ హైదరాబాద్ జర్నలిస్ట్స్ హౌసింగ్ సొసైటీకి స్థలం కేటాయించి అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిచ్చి ఆదుకోవాలని కోరారు. ఈనెల 27న జరిగే సొసైటీ సర్వసభ్య సమావేశానికి సొసైటీ సభ్యులందరూ హాజరు కావాలని వారు విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నామని అన్నారు.

## ఆర్జీకే కాలనీలో.. అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### దమ్మాయిగూడ మున్సిపల్ చైర్మన్ ప్రణీత గౌడ్

**కీసర, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రాజీవ్ గృహ కల్ప కాలనీ లో శుక్రవారం చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్ చేతుల మీదుగా 1వ వార్డులో బిల్డింగ్ లకు పెయింటింగ్, వాటర్ ట్యాంకుల మరమత్తులు చేయుటకు రూ 20 లక్షల రూపాయలతో శంకుస్థాపన, 2వ వార్డు లో భూగర్భ మురికి కాలువ నిర్మాణం చేయుటకు ఇరవై లక్షలు, 3వ వార్డులో భూగర్భ మురికి కాలువ నిర్మాణం చేయుటకు ఇరవై లక్షల రూపాయలతో మొత్తం అరవై లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ చైర్ పర్సన్ వసుపతి ప్రణీత గౌడ్, మున్సిపల్ కమిషనర్ ఎస్.రాజ మల్లయ్య, డి ఈ ఈ చిరంజీవులు, స్థానిక వార్డు కౌన్సిలర్లు నాను నాయక్ ,నాగాయి పల్లి సుజాత,కొత్త హేమలత కో ఆప్షన్ సభ్యులు షేక్ శాదుల్ బిఆర్ఎస్ నాయకులు వసుపతి శ్రీకాంత్ గౌడ్ నాగాయిపల్లి శ్రీనివాస్,కొత్త శ్రీనివాస్ గౌడ్ తిరుపతి రెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ లు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు సిద్ధం కావాలి



**ఘట్ కేసర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** వినూత్న పరిశోధనలు జరిపి నూతన ఆవిష్కరణలకు ప్రతి విద్యార్థి సిద్ధం కావాలని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ చౌహాన్ తెలిపారు. మండల పరిధి వెంకటాపూర్ లోని అనురాగ్ యూనివర్శిటీ లో రెండు రోజులపాటు నిర్వహించనున్న జాతీయ స్థాయి టెక్నో-కల్చరల్ ఫెస్ట్, దీక్ష-3 ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. జాతీయస్థాయి టెక్నో కల్చరల్ ఫెస్ట్ వంటి కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విద్యార్థులు కొత్త కనెక్షన్లను పొందేందుకు అవకాశం లభిస్తుందన్నారు. విభిన్న అవకాశాలను అన్వేషించడానికి మార్గము సుగమం చేయడంతో పాటు శారీరకంగా, మానసికంగా, ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడుతుందని చెప్పారు. చంద్రుని ఉపరితల కోర్టు మ్యాపింగ్ కోసం చంద్రయాన్-1 చంద్రయాన్-2 వంటి భారతీయ ప్లానెటరీ మిషన్ల కోసం హైపర్‌స్పెక్ట్రల్ ఉపగ్రహ డేటాను ఉపయోగించడంలో తాను ప్రధాన పని చేసినట్లు చెప్పారు. జీవితం ఎప్పుడు ఒక సవాల్ అని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని, కొత్త విషయాలను అన్వేషించడానికి భిన్నమైన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. 450 మంది నిర్వాహకులు నిర్వహిస్తున్న ఈ విశిష్ట కార్యక్రమంలో భారతదేశం అంతటా 9 రాష్ట్రాలకు చెందిన 120 కళాశాలల నుండి 12000 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీనియర్ డైరెక్టర్ చింత సుబ్రహ్మణ్యం, యూనివర్సిటీ రిజిస్ట్రార్ బాలాజీ ఉట్ల, డీన్ విజయ కుమార్, డైరెక్టర్ ఆఫ్ స్ట్రాటజీ అనురాగ్ పల్లా, అన్ని డిపార్ట్‌మెంట్ల డీన్‌లు పాల్గొన్నారు. ఫోటోజి విద్యార్థులు తయారు చేసిన ప్రయోగాలను పరిశీలిస్తున్న డాక్టర్ ప్రకాష్ చౌహాన్ తదితరులు

## చెత్త డంపింగ్ ను అడ్డుకున్న స్థానికులు

### యంనంపేటలో ఉద్రిక్తత





**ఘట్ కేసర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మున్సిపల్ చెత్తను డంపింగ్ చేస్తున్న భూమి తమదేనంటూ యంనంపేట్ గ్రామానికి చెందిన పలువురు యువకులు అడ్డుకోవడంతో స్థానికంగా ఉద్రిక్తత నెలకొంది. మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ లోని సర్వేనెంబర్ 137, 138లలో 1979 వ సంవత్సరంలో లేఅవుట్ చేసి 2.27 ఎకరాల ఓపెన్ స్థలాన్ని పోచారం మున్సిపాలిటీకి అప్పటి పంచాయతీ అప్పగించింది. అట్టి స్థలంలో మున్సిపల్ చెత్తను డంపింగ్ చేసేందుకు వాడుతున్నారు. కాగా శుక్రవారం ఉదయం చెత్తను డంపింగ్ చేసేందుకు వాహనాలు వెళ్లడంతో అదే గ్రామానికి చెందిన రాజేందర్ గౌడ్ రోడ్డుకు అడ్డంగాకార్లను నిలిపి చెత్త వాహనాలను అడ్డుకున్నారు. చెత్త వేస్తున్న స్థలం తమదేనంటూ దానికి సంబంధించిన పాస్ బుక్కులు కూడా ఉన్నాయని తమ స్థలంలో చెత్తను చేయడానికి అనుమతించేది లేదంటూ ఆందోళనకి దిగి అడ్డుకున్నారు. రాజేందర్ గౌడ్‌తో పాటుమరికొందరుఆందోళనకుదిగారు.విషయం తెలుసుకున్న కమిషనర్ వేమన రెడ్డి సంఘటన స్థలం నుండి ఆందోళన చేస్తున్న యువకులను పిలిపించి నోటీసులు అందజేశారు. మున్సిపల్ కు సంబంధించిన భూమిలో చెత్త వేయడాన్ని అడ్డుకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. 1979లో లేఅవుట్ అయితే 2020 లో పాస్ బుక్ లు ఉన్నట్లు చూపుతున్నారని మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి ఆరోపించారు. ముమ్మాటికి మున్సిపాలిటీకి సంబంధించిన భూమేనని అడ్డుకుంటే చట్టరీత్యా చర్యలు తప్పవన్నారు. చెత్త డంపింగ్ నుఅడ్డుకోవటంమానేసిన్యాయం కావాలంటే కోర్టు ను ఆశ్రయించాలని ఆయన సూచించారు.

## అన్నారుగూడెంలో నేడు విద్యుత్ నిలిపివేత

### తల్లాడ విద్యుత్ శాఖ ఏఈ రాజేష్



**తల్లాడ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తల్లాడ మండల పరిధిలోని అన్నారూగూడెం ఫీడర్ లో ఈనెల 24వ తేదీన విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు తల్లాడ మండల విద్యుత్ శాఖ అధికారి రాజేష్ శుక్రవారం విలేకరులకు తెలిపారు. విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటలవరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామని వెల్లడించారు. కావున ఫీడర్ పరిధిలోని అన్నారుగూడెం, గోపాలపేట,నరసింహారావు పేట లక్ష్మీనగర్, గ్రామల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# పోలీసులా మజాకా.. అంతా ఉచితమే

- టీలు టిఫిన్లు ఫాస్ట్ ఫుడ్స్
- హైదరాబాద్ కమిషనరేట్ లోని ఈస్ట్, సౌత్ ఈస్ట్ పెట్రోకార్, బ్లూకోర్ట్ పోలీసుల తీరుపై విమర్శలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** హైదరాబాద్ పోలీస్ కమిషన్ రేట్ లోని ఈస్ట్, సౌత్ ఈస్ట్ పరిధుల్లో విధులు నిర్వహిస్తున్న కొంతమంది పెట్రోకార్, బ్లూకోర్ట్స్ పోలీసులు ఉచిత టీలు, టిఫిన్ల పేరుతో చిరు వ్యాపారులను వేధిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆయా జోన్లలోని పోలీసు స్టేషన్ పరిధిలోని వివిధ సెక్టార్లలో పెట్రోకార్, బ్లూకోర్ట్స్ పోలీసులు వాహనాలపై తిరుగుతూ గస్తీ నిర్వహిస్తుంటారు. గస్తీలో భాగంగా ఆయా ప్రాంతాలకు వెళ్లే కొంతమంది పెట్రోకార్, బ్లూకోర్ట్స్ పోలీసులు అక్కడి చిరు వ్యాపారాలను వేధిస్తున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ప్రధానంగా ఆయా ఏరియాల్లోని టిఫిన్ సెంటర్లు, మిర్చిబండ్లు,టీ స్టాల్స్, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు నిర్వహించే చిరు వ్యాపారులు తమకు ఉచితంగా ఆహార పదార్థాలు ఇవ్వాలంటూ పెట్రోకార్,బ్లూ కోర్ట్స్



పోలీసులు వారిని వేధిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. సదరు పెట్రోకార్, బ్లూకోర్ట్స్ పోలీసులు చిరువ్యాపారుల వద్ద ప్రతినిత్యం అల్పాహారం, తినుబండారాలు, మిర్చిబజ్జీలు, టీ కాఫీలు, మాంసహారంతో చేసే ఆహార పదార్థాలను డబ్బులు ఇవ్వకుండనే ఉచితంగా తీసుకుంటున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. అసలే ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాపారాలు సరిగా నడవక ఇబ్బంది పడుతున్న తరుణంలో క్షేత్రస్థాయి పోలీసులు తమ వద్ద ఉచితంగా అల్పాహారం, తిను బండారాలు, మిర్చిబజ్జీలు, టీ కాఫీలు, ఆహారపదార్థాలను తీసుకుని వెళ్లడం వలన తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని పలువురు చిరు వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో కూడా కొంతమంది పోలీసులు డబ్బులు ఇవ్వకుండనే ఉచితంగా బిర్యానీ ప్యాకెట్లను, మాంసాహార పదార్థాలను తీసుకుని వెళుతున్నట్లు విమర్శలు వస్తున్నాయి. పోలీసులు అడిగిన వాటిని ఉచితంగా ఇవ్వకుంటే చిరు వ్యాపారులను కేసుల పేరుతో బెదిరింపులకు గురి చేస్తున్నట్లు తెలిసింది. శుక్రవారం ఉదయం చైతన్యపురి స్ట్రీట్ నెంబర్ 7, భాష్యం హై స్కూల్ సమీపంలోని ఓ టిఫిన్ సెంటర్ లో మలక్ పేట్ పెట్రో కార్ పోలీసులు డబ్బులు ఇవ్వకుండా ఉచితంగా టిఫిన్లు చేస్తున్న దృశ్యాలను కొంతమంది ఫోటోలు తీసి 'నిఘా' న్యూస్ కు పంపించారు. ఇప్పటికైనా పోలీసు ఉన్నతాధికారులు స్పందించి చిరువ్యాపారులను వేధిస్తున్న పోలీసు సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# బుల్కా పూర్ నాలాలో ఎవరి వాట ఎంత..?

### కళ్ళప్పగించి చూస్తున్న ఇరిగేషన్ రెవిన్యూ అధికారులు



**మణికొండ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** బుల్కాపూర్ నాలా అన్యాక్రాంతం అవుతున్న ఇరిగేషన్ రెవిన్యూ మున్సిపల్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మణికొండ జాగిర్ వాసులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. గండిపేట మండలం మణికొండ మున్సిపల్ ప్రాంతంలోని మర్రిచెట్టు కూడలి వద్ద బుల్కాపూర్ నాలా అన్యాక్రాంతం అవుతున్న ఇరిగేషన్ ఏఈ నికేష్ స్పందించక పోవడం పై పలు అనుమానాలకు తావిస్తుందని మణికొండ జాగీర్ మున్సిపల్ ప్రజలు అంటున్నారు. బుల్కా పూర్ నాల అన్యాక్రాంతంపై ఇరిగేషన్ ఏఈ నికేష్,కు ఫిర్యాదు చేయడంతో స్పందించి తూతూ మంత్రంగా నాల పుడిక తీసి చేతులు దులుపుకున్నారని మళ్ళీ యదావిధిగా బుల్కాపూర్ నాలాను మూసివేసి యాథ్యేచ్ఛగా వైన్స్ దందాను కొనసాగిస్తున్నా రెవిన్యూ ఇరిగేషన్ మున్సిపల్ అధికారులు మాత్రం అటూ వైపు కన్నెత్తి కూడా చూడడం లేదని స్థానికులు అంటున్నారు. బుల్కాపూర్ నాల అన్యాక్రాంతం పై క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకోవలసిన ఇరిగేషన్ అధికారి ఏఈ నికేష్ పత్తాలేకుండా పోయారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇరిగేషన్ ఏఈ నికేష్,ను మేనేజ్ చేసుకుని నాలను ముసివేశామని వైన్స్ షాప్ నిర్వహకులు చెప్పడం గమనార్హం. అక్రమదారులు ఇచ్చే ముడుపులకు అలవాటుపడి అక్రమదారుల వంత పాడుతు లంచాల మత్తులో జోగుతున్న ఇరిగేషన్ ఏఈ నికేష్ అని మణికొండ మున్సిపల్ ప్రాంతంలో ప్రజలు తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇప్పటికైనా బుల్కాపూర్ నాలాను పరిరక్షించాలని లేదంటే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

# ఆరాంఘర్ చౌరస్తాలో బస్టాండ్ నిర్మించాలి

### ఏఐటియుసి రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రాజేంద్రనగర్ సర్కిల్ ఆరంఘర్ కూడలి వద్ద ఉన్న సర్వే నంబర్ 54,55 లో 7 ఎకరాల 22 గుంటలు ప్రభుత్వ భూమిలో ఆర్టీసి మిని బస్ టెర్మినల్ నిర్మించేందుకు గత కేసీఆర్ ప్రభుత్వం జిల్లా కలెక్టర్ అధికారులతో సర్వే చేయించిందని 2018లో కలెక్టర్ లోకేష్ కుమార్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆర్టీసీకి ఈ స్థలాన్ని ఇస్తున్నట్లు జీవో విడుదల చేయడం జరిగిందని వనంపల్లి జైపాల్ రెడ్డి గుర్తుచేశారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర రహణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని సచివాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి రాజేంద్రనగర్ సర్కిల్ ఆరాంఘర్ లోని సర్వే నంబర్,54,55 లో ఉన్న ఏడు ఎకరాల 22 గుంటలు ప్రభుత్వ భూమిలో బస్ టెర్మినల్ నిర్మించాలని వినతి పత్రాన్ని అందజేసి కోరడం జరిగిందని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి డి.అనంత మోహన్ చెప్పారు. అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందిస్తూ మినీ టెర్మినల్ బస్ స్టాండ్ నిర్మించాలని ఆర్టీసి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో యేసు రత్నం మద్దిలేటి ఇతరులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను బోధించాలి

### విద్యార్థుల వీడ్కోలు సభలో ఠాగూర్ కరస్పాండెంట్ రవికుమార్




**వైరా, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** విద్యార్థులకు క్రమశిక్షణతో పాటు నైతిక విలువలతో కూడిన విద్యను అందించడమే తమ విద్యాసంస్థల ప్రత్యేకత అని ఠాగూర్ విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ అన్నారు. శుక్రవారం వైరా లో ఠాగూర్ విద్యాసంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమాన్ని విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివి రాబోయే ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్రస్థాయి మార్కులు సాధించాలని సూచించారు. క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన విద్యా బోధన చేయడమే మా క్రాంతి జూనియర్ కళాశాల ప్రత్యేకత అన్నారు.గత విద్యా సంవత్సరంలో రాష్ట్రస్థాయి మార్కులు సాధించిన విద్యార్థులను వివిధ సామాజికసేవ, సాంస్కృతిక, కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి బహుమతులు అందించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలతో నృత్యాలు చేస్తూ అలరించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ వాసిరెడ్డి సునీత, డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, త్రిష్మా ఉపాధ్యక్షులు ఉమాశంకర్, ప్రముఖ మోటివేటర్ తాటిపల్లి సుధీర్, ప్రిన్సిపల్ కృష్ణారావు, పీవో లింగారావు, అధ్యాపకులు మజీద్,వేణు, విద్యార్థులు పాల్గొన్నారు.

# వైరాలో డ్రంక్ అండ్ డ్రైవ్

### ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్



**వైరా, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** వైరా మండల కేంద్రంలో ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్ అధ్వర్యంలో పోలీసులు శుక్రవారం డ్రంక్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా లైసెన్స్ లేకుండా, సరియైన వాహన పత్రాలు లేకుండా వాహనాలు నడిపించిన వారిపై జరిమానాలు విధించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బయటకు వచ్చినప్పుడు హెల్మెట్ ధరించాలన్నారు. తల్లి తండ్రులు మైనర్ లకు వాహనాలు ఇవ్వరాదని తెలిపారు. తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆయన వెంట కానిస్టేబుల్ బాల్య, జాని, సిబ్బంది పాల్గొన్నారు.

# చేవెళ్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేయాలి

### ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

### చేవెళ్ల పార్లమెంటరీ కాంగ్రెస్ నేత సునీత రెడ్డి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ దంకా మోగిస్తుందని ఆ పార్టీ చేవెళ్ల పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ నేత పట్నం సునీతా రెడ్డి అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి ఆమె శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ నివాసంలో పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీలో తన ఐటి ఉద్యోగానికి రాజీనామా చేసిన కోట్ల దీప్తి రెడ్డి, కోట్ల రజత్ భార్గవ్ రెడ్డిలతో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలో సుమారు 500 మంది కార్యకర్తలతో కలిసి సునీతా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి ఆమె సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా సునీత రెడ్డి మాట్లాడుతూ త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో చేవెళ్ల పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి భారీ మెజారిటీని చేకూర్చాలని నాయకులు కార్యకర్తలకు ఆమె పిలుపునిచ్చారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలన తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని ఆరోపించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుతో ప్రజలు విసిగి పోయా. మి పోయారని ఈసారి కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని ప్రతి ఒక్కరు ఎదురుచూస్తున్నారని ఆమె పేర్కొన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం చేయడంతో పాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని జగదీశ్వర్ గౌడ్ పేర్కొన్నారు. బిజెపి బీఆర్ఎస్ పార్టీలు పోటీకి ముందే చతికిల పడ్డాయని రావణ కాలంలో భవిష్యత్తు అంతా కాంగ్రెస్ పార్టీ జనాలని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఒక సైనికుడు ఆ పని చేస్తే గెలుపు మనదేనని కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు,డివిజన్ అధ్యక్షులు,మహిళ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహా రుద్రాభి షేకానికి రమ్మని ఇంటింటికి ఆహ్వానం



**గోకవరం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 26వ తేదీ నుండి మార్చి ఏడో తేదీ వరకు కోటి పార్థివ లింగ మహా రుద్రాభిషేకం నిర్వహిస్తున్న సంగతి విధితమే ఈ మహా రుద్రాభిషేక ఆహ్వాన పత్రికలు గోకవరం మండలంలో 14 పంచాయతీలలో టిడిపి నాయకులు ఇంటింటికి తిరిగి పార్టీలకు అతీతంగా కులమతాలకు అతీతంగా ఆహ్వానిస్తున్నారు. అందులో భాగంగా గోకవరం సొసైటీ మాజీ అధ్యక్షులు గాజింగం సత్తిబాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గోకవరం లో ప్రతి ఇంటికి వెళ్లి ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా సత్తిబాబు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా కోటి మట్టిలింగాలు తయారుచేసి ఒకే చోట మహా కుంభాభిషేకం చేయడం జరగలేదని అటువంటి మహత్తర కార్యక్రమాన్ని జ్యోతుల నెహ్రూ కుటుంబం ఇర్రి పాకలో ఎంతో ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్నారని ఈ కార్యక్రమంలో 11 రోజులపాటు ప్రతిరోజు ఏదో ఒక పీఠం నుంచి పీఠాధిపతి వస్తారని భక్తి ప్రవచనాలు, ఆధ్యాత్మిక వేద మంత్రాలతో ఆ ప్రాంతమంతా ఘోషిస్తుందని కులమతాలకు అతీతంగా పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని ఆ పరమశివుడు కృపకు పాత్రులు అవుతారని గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆహ్వానిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు ఈది అశోక్, టౌన్ కన్వీనర్ పోసిన ప్రసాద్ మండల రైతు అధ్యక్షుడు చింతల రామకృష్ణ, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మోర్త చిట్టిబాబు,గెడ్డం బాబు, గునుపే భీమరాజు చీకట్ల రాజు సామంతుల యేసు తంటికొండ యేసు తదితరులు పాల్గొన్నారు.

# తొందరపడి పెట్టుబడులు పెట్టకండి





### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్

**భద్రాచలం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** మన ఉద్యోగులులో కొంతమంది . వారికి వస్తున్న చిన్న జీతంలోని ముఖ్యమైన కొంత భాగాన్ని అవగాహన లోపంతో పెట్టుబడులు పెట్టడం, లేదా వివిధ స్కీంలు కట్టి నష్టపోతునట్లు నా దృష్టికి వచ్చినందున వివిధ బ్యాంక్ సిబ్బంది చేత అవగాహన కల్పించడం జరిగిందని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏ సమావేశం మందిరంలో ఐటీడీఏ లో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న యూనిట్ ఆఫీసర్లు సిబ్బందికి నిపుణులైన బ్యాంకర్స్/ఇన్వెస్టర్లతో అవగాహనసదస్సుఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ కార్యాలయంలో పని చేయుచున్న ఎక్కువ శాతం మంది ఉద్యోగులు ఉద్యోగ విరమణ అయిన తర్వాత కొందరికి పెన్షన్ రాని పరిస్థితి ఉందని అందుకు తెలిసో తెలియకో లేక ఎవరినో నమ్మి రాబడి లేని వాటిలోనూ లాభాలు వస్తున్నాయని పెట్టుబడి పెట్టి నష్టపోకుండా సొంతంగా అవగాహనతో నష్టం లేకుండా కుటుంబాలకు తోడుగా ఉండే ఆర్థికపరమైన అవగాహన కల్పించుకొని ,సరి అయిన ఆర్థిక పరమైన మార్గంలో నడుచుటకు బ్యాంకర్స్/ఇన్వెస్టర్లు వివిధ ఫిక్స్ డిపాజిట్‌కి తలసరి ఆదాయం ఎంత వస్తుందో వారి సూచనలను పాటించి ఆర్థిక అభివృద్ధి దిశగా పయనించి తమ కుటుంబాలను పోషించుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. అనంతరం వివిధ బ్యాంకుల నుండి వచ్చిన బ్యాంకర్స్, ఇన్వెస్టర్లు డబ్బును ఏ విధంగా పొదుపు చేయాలో కాల పరిమితికి సంబంధించిన అంశాలను పవర్ ప్రజెంటేషన్ ద్వారా సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్, ఎస్.ఓ సురేష్ బాబు ఏ సి ఎం ఓరమణయ్య, ఏటిడిఓనరసింహారావు,మేనేజర్ ఆదినారాయణ, జేడీఎం హరికృష్ణ, వివిధ బ్యాంకుల నుండి వచ్చిన ఇన్వెస్టర్లు హేమంత్ ,స్పందన, రమేష్, ముఖేష్, శ్రీనివాస్, ఐటీడీఏ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబర్ పేటలో అక్రమ నిర్మాణాల జోరు

### జిహెచ్ఎంసి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల నిర్మాణం



**అంబర్ పేట్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** అంబర్ పేట డివిజన్ లోని అహ్మద్ నగర్, ప్రేమ్ నగర్, పటేల్ నగర్ తదితర ప్రాంతంలో అనుమతులు లేకుండా అక్రమ భవనాల నిర్మాణాలు జోరుగా సాగుతున్న జిహెచ్ఎంసి సర్కిల్ -16 టౌన్ ప్లానింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే ఆరోపణలు సర్వత్రా వెల్లువెత్తుతున్నాయి. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో కొంతమంది బిల్డర్లు, భవన యజమానులు జిహెచ్ఎంసి అనుమతులు తీసుకోకుండా బహుళ అంతస్తుల భవనాలను ఇష్టానుసారం నిర్మిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఆదేవిధంగా చిన్న చిన్న గల్లీలలో 150 చదరపు గజాల లోపు స్థలాలలో ఏమాత్రం సెట్ బ్యాక్ లేకుండా కమర్షియల్ భవనాలను నిర్మిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. అలాగే పార్కింగ్ స్థలాల్లో నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ మడిగిలను అలాగే పై భాగంలో పెంట్ హౌస్‌ల నిర్మాణాలను చేపడుతున్నారని తెలిపారు. ఈ అక్రమ నిర్మాణాలపై జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందుతున్న వారు పట్టించుకోవడం లేదని, నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్నారని వారు విమర్శిస్తున్నారు. ముందస్తుగానే భవన యజమానులు, బిల్డర్లు స్థానిక రాజకీయ నేతలకు, టౌన్ ప్లానింగ్ సిబ్బందికి ముడుపులు ముట్ట చెబుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. దీంతో టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదులు అందిన వారు ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు అంటున్నారు. సామాన్యులు గల్లీలో 40 చదరపు గజాల స్థలంలో చిన్న ఇల్లు నిర్మించుకుంటే వెంటనే అక్కడ వాలిపోయి నిర్మాణాన్ని కూల్చివేస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, సిబ్బంది అహ్మద్ నగర్ మదర్సా సమీపంలో, ప్రేమ్ నగర్ మైసయ్య హోటల్ వద్ద , పటేల్ నగర్ తదితర ప్రాంతాల్లో బహిరంగంగా జీ ప్లస్ మూడు నాలుగు అంతస్తుల భవనాలను, కింద మడిగిలను, పైన పెంట్ హౌస్‌లను అక్రమంగా నిర్మిస్తున్న వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు స్పందించి అహ్మద్ నగర్, ప్రేమ్ నగర్, పటేల్ నగర్ తదితర ప్రాంతాల్లో జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు విజ్ఞప్తి చేశారు.

# అభివృద్ధి బాటలో అశ్వరావుపేట.. ఎమ్మెల్యే జారే ఆదినారాయణ



**దమ్మపేట, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** దమ్మపేట మండలంలోని గండుగులపల్లి గ్రామంలోని జారే ఆదినారాయణ క్యాంప్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత జరిగిన ప్రగతి నివేదికను వెల్లడించారు. నియోజకవర్గంలో రూ.8.5 కోట్ల ఎన్ఆర్ జీఎస్ నిధులతో రోడ్డు నిర్మాణం చేపట్టినట్లు, రూ.10కోట్ల స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, రూ.2కోట్ల నిధులతో పాఠశాలల అభివృద్ధి చేస్తున్నామని, మీచౌంగ్ తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వాటికి తొమ్మిది కోట్లు నిధులు తీసుకొచ్చామని తెలిపారు. మార్చి నెలలో దమ్మపేట మండల కేంద్రంలో ఫస్ట్ క్లాస్ జ్యూడిషల్ మెజిస్ట్రేట్ కోర్ట్ ప్రారంభం కాబోతుందని ప్రారంభోత్సవానికి సహకరించిన జిల్లా మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. అలానే త్వరలోనే నియోజకవర్గ పరిధిలోని దమ్మపేట లేదా అశ్వరావుపేట మండల కేంద్రంలో రూ.3.5 కోట్ల నిధులతో ఇండోర్ మినీ స్టేడియం నిర్మాణం చేపట్టబోతున్నట్లు ఆయన తెలిపారు.నియోజకవర్గంలో తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్య పరిష్కారం కోసం అలానే నియోజకవర్గంలో విద్య,వైద్య,అభివృద్ధి, సంక్షేమ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తునట్లు ఎమ్మెల్యే జారే ఆది నారాయణ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సోయం ప్రసాద్, సొసైటీ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, రాష్ట్ర ఆయిల్ ఫామ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆలపాటి రామచంద్ర ప్రసాద్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి సత్య ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు కెవి సత్యనారాయణ, కాసాని నాగప్రసాద్, ఎర్రగొర్ల రాధాకృష్ణ, కక్కిరాల రమేష్, అత్తులూరి వెంకట రామారావు, మడకం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నందిత మృతి ఎమ్మెల్యే దేవిరెడ్డి దిగ్భ్రాంతి



**హయత్ నగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నేటి తరం మహిళా నాయకురాలు ప్రజాభీష్టం మేరకు 2023 సాధారణ శాసనసభ ఎన్నికల్లో నిలిచి ఎమ్మెల్యేగా గెలిచిన యువ నాయకి లాస్యఆ నందిత అకాల మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసిన ఎల్బీ నగర్ బీఆర్ఎస్ శాసనస్సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్ ఎన్నికల్లో విజయం సాధించి అనతి కాలంలోనే తండ్రికి తగ్గ కూతురు అనిపించుకుంది. అసెంబ్లీ సభ్యురాలిగా గెలిచిన కొద్దిరోజులకే ఇలామా మహిళ శాసనసభ్యురాలు అనుకోని సంఘటనలో మరణించడం తోటి సభ్యుడిగా తీవ్ర మనస్థాపానికి గురైయ్యానన్న సుధీర్ రెడ్డి. వారి నాన్న సాయన్న ఎంతో మంచి వ్యక్తి అని తర్వాత జరిగిన ఎన్నికల్లో అతి పిన్న వయసులో గెలుపొందిన నాలుగు నెలలు ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. సికింద్రాబాద్‌కంటోన్మెంట్ఎన్నికల్లోనే కాకుండా ప్రజల హృదయాలను గెలుచున్న యువ నాయకి లాస్య నందిని మరణం టిఆర్ఎస్ పార్టీకి నియోజకవర్గం ప్రజలకు తీరని లోటని అన్నారు.

# అనుమతులు లేని బహుళ అంతస్తుల నిర్మాణం

### పిఎంసి కమిషనర్ కు వినతి పత్రం





**మేడిపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ఒకటవ డివిజన్‌కు చెందిన కమలనగర్ కాలనీలో ఎలాంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణాన్ని చేపడుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలంటూ పిఎంసి కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ పన్నాల శ్రీనివాస్ రెడ్డి ఉపాధ్యక్షుడు ఎం.డి మజార్‌లు కమిషనర్ త్రిల్లేశ్వరరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఎస్‌విఎంగ్రాండ్‌హోటల్‌ప్రక్కనఎటువంటి అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవన నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయాన్ని నిర్మాణం చేపడుతున్న నాటి నుండి ఇప్పటివరకు కమిషనర్ కు మూడుసార్లు ఫిర్యాదు చేశామన్నారు. కానీ ఇప్పటివరకు ఎలాంటిచర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఈవిషయాన్ని మొదటగా ఏసిపి దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. కానీ అతను మాత్రం వారిపై ఎలాంటి చర్యలు తీసుకోక పోగా ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో ఏమన్నా చేసుకో అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారన్నారు. ఒక అధికారి ఇలామాట్లాడటం సబబు కాదన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేస్తున్న మాకే ఇలాంటి అవమానం జరిగితే సామాన్య ల పరిస్థితి ఏమిటో అర్థంకావడం లేదన్నారు.ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతున్నదని, ఇలాంటి వాటిపై చర్యలు తీసుకోవాలని ఏసీపి శ్రీనివాసును కోరామన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కమిషనర్‌కు వినతిపత్రమును అందజేశామన్నారు. స్పందించిన కమిషనర్ వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు. చర్యలు తీసుకోలేని పక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతామని హెచ్చరించారు.

# దేశాభివృద్ధికి మళ్ళీ మోడీనే గెలిపించాలి



**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి గెలిపించాలని కోరిన బిజెపి నేతలు. భారతీయ జనతా పార్టీ విజయ సంకల్ప యాత్రలో భాగంగా శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని మంచిరేవుల క్రాస్ రోడ్లో కార్నర్ మీటింగ్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యే మహేందర్ రెడ్డి కొండా విశ్వేశ్వర్ రెడ్డి రాణి రుద్రమదేవి తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులను కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి పార్టీకి ఓటు వేసి అఖండ మేజారితో గెలిపించాలని కోరారు. రాష్ట్రం దేశం అభివృద్ధి పథంలో నడవాలంటే మళ్ళీ మోడీ నే ప్రధానినీ చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో చేవెళ్ల కన్వీనర్ మల్లారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్ యాదవ్ అంజన్ కుమార్ గౌడ్ దుద్దాల లక్ష్మీనారాయణ అధ్యక్షులు చిక్కిరి బిక్షపతి యాదవ్ చిలుకూరి బీరప్ప మెండే నాగేష్ గోవింద్ శివరాజ్ బాబు గణేష్ కృష్ణ బాబురావు ప్రభాకర్ బుచ్చిరెడ్డి జైపాల్ రెడ్డి కిరణ్ రాజు నాగేష్ కావలి సురేందర్ ముదిరాజ్ చంద్రశేఖర అప్ప మద్దూరి అనిల్ కుమార్ బ్రహ్మాచారి మల్లేష్ చిన్నయ్య మహేష్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



**పెబ్బేరు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ప్రభుత్వం నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఓ ట్రాక్టర్‌ను పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు.ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పెబ్బేరు మండలంలోని పాతపల్లి గ్రామానికి చెందిన కావలి సురేష్ రాత్రి సమయంలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుకను అదే గ్రామానికి తరలిస్తున్నాడని సమాచారం.ఈ మేరకు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని అక్రమ ఇసుక ట్రాక్టర్ ను పట్టుకొని పెబ్బేరు పోలీస్ స్టేషన్ కు తరలించి ట్రాక్టర్, యజమానిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి తెలిపారు. ఎవరైనా చట్టానికి వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకను తరలించినచో వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## గట్టమ్మ తల్లి పూజలో పాలకుర్తి ఎమ్మెల్యే



**పాలకుర్తి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** ములుగు జిల్లా మేడారం వేళ్ళ మార్గ మధ్యలో గట్టమ్మ తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి తెలంగాణ కుంభమేళా మేడారం మహాజాతర సందర్భంగా మేడారం సమ్మక్క-సారలమ్మ తల్లులను సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి దర్శించుకొని మొక్కులు చెల్లించిన పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మక్క సారక్క తల్లుల దివేనలతో అమ్మవార్ల చల్లని కృపతో రాష్ట్ర ప్రజలందరూ బాగుండాలని, కాంగ్రెస్ ప్రభుత్వం లో ప్రజలందరూ సుకషంతోసాలతో జీవించాలని మొక్కుకున్నట్లు తెలిపారు.

## బీసీలకు వైసీపీ చేసింది సున్నా

**తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** వైయస్సార్సీపీ పాలనలో 54



బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేసి వీరికి 54 రూపాయలు నిధులు కూడా కేటాయించలేదని జగన్ బీసీలకు చేసింది ఏమీ లేదని సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ యార్లపల్లి గోపి ఎద్దేవా చేశారు తిరుపతి ప్రెస్ క్లబ్ లో శుక్రవారం మీడియా ముందు నగర కాంగ్రెస్ నాయకులు రమేష్ రెడ్డి , సావిత్రమ్మ వెంకటేష్. ముని రామ్ తదితరులతో కలిసి యార్లపల్లి మాట్లాడుతూ సీఎం జగన్ బీసీలకు పెద్దపీట వేస్తానని పాదయాత్రలో మాటచెప్పిమాట తప్పి మడం తిప్పారని విమర్శించారు. అనంతరం సిటీ కాంగ్రెస్ ఓబీసీ చైర్మన్ గా పట్నం భాస్కర్ ను నియమించి సంబంధితనియామక పత్రాన్ని భాస్కర్ కు అందజేశారు..

## బస్తీ దవాఖాన ప్రారంభం



**మేడ్చల్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి పురపాలక సంఘం పరిధిలోని 13వ వార్డు లో లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యములో శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ వారి చేత బస్తీ వైద్యులు ఏ.వేణుగోపాల్, జోనల్ చైర్మన్, శ్రీ శ్రీ హెూలిస్టిక్ హాస్పిటల్ అడ్వైసర్ ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురపాలక సంఘం పట్టణ ప్రజలందరికి ఇక్కడ ఉచిత వైద్య సేవలు అందించబడతాయని, ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగ పరుచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ కమిషనర్ వి.రాములు,కౌన్సిలర్లుదొడ్లమల్లిఖార్జున్ ముదిరాజ్, అమరం సరస్వతి, నాయకులు ఎస్.వెంకటేష్, ఎల్.శ్రీనివాస్ రెడ్డి, వైద్యులు మాలిని దేవి, సద్గురు పార మెడికల్ సిబ్బంది, నరసింహ రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## వీఆర్వోల సమస్యలను పరిష్కరించాలి

### కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన నేతలు



**మేడ్చల్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** వీఆర్వోల సమస్యల పరిష్కారానికై చర్యలు చేపట్టాలని కోరుతూ మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు.గ్రామరెవెన్యూవ్యవస్థబలోపేతం కావాలంటే వీఆర్వోల పాత్ర ఎంతో ముఖ్యమైనదని తమను ఆప్షన్ పద్ధతిలో తీసుకోవాలనికలెక్టర్కువిన్నవించారు.ఈసందర్భంగావారు మాట్లాడుతూ జీవో నెంబర్ 121, గత ప్రభుత్వం వీఆర్వో వ్యవస్థను రద్దు చేసి తమను బలవంతంగా ప్రభుత్వ శాఖలో బదిలీ చేయడం వల్ల తమ హక్కులనుకోల్పోయిసర్వీస్పరమైన,ఆర్థికపరమైన,పదోన్నతుల పరమైన, కారుణ్య నియామకాలు చేయకపోవడం వలన తీవ్రమైన నష్టాన్ని అనుభవిస్తున్నామని తెలిపారు. అంతేకాకుండా తమకు సర్వీస్ ప్రొటెక్షన్,పేప్రొటెక్షన్,పదోన్నతులు,హక్కులు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వ పరిధిలో లేనటువంటి పోస్టులలో బలవంతంగా సర్దుబాటు చేశారని జూనియర్ అసిస్టెంట్ పోస్టుకు సమానమైన పోస్టులలోకాకుండామైనార్టీవెల్ఫేర్ సంస్థలలో సొసైటీలలో సర్దుబాటు చేశారని తెలిపారు. నేడు జరిగే కలెక్టర్ల కాన్ఫరెన్స్లో మా సమస్యని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు.

# ఎన్నికలకు ముందు కవితను అరెస్ట్ చేస్తారు

- సానుభూతితో ఎంపీ సీట్లు గెలవాలని బిజెపి కుట్ర
- కెసిఆర్ ప్రధాని మోడీవి ప్రేమ రాజకీయాలు
- ఇడి డిపార్ట్మెంటును నవ్వుల పాలు చేస్తుండ్రు
- బిజెపి నేతల ప్రకటనల అనంతరం ఈడి నోటీసులు
- టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ జగ్గారెడ్డి

**సంగారెడ్డి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** కేంద్ర బీజీపీ ప్రభుత్వం ఈడి డిపార్ట్ మెంటును ఎపిసోడ్ డిపార్ట్ మెంటు గా మార్చిందని టిపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. శుక్రవారం గాంధీ భవన్ లో మీడియా పాయింట్ మాట్లాడుతూ బిజెపి నేతలు మేడారం సమ్మక్క సారాలమ్మ లనే మోసం చేశారన్నారు.ప్రజలను మోసం చేయడం వాళ్లకు తేలిక విషయమన్నారు. బి అర్ ఎస్ పార్టీ కవిత నోటీసులు వ్యవహారం డైలీ సీరియల్ లాగా ప్రజలకు చూపు తున్నరాని అన్నారు.ఈ డి డిపార్ట్ మెంట్ను తో సురభి నాటకం సూత్ర దారులుగా చూడటం చూడటం దారుణమని అన్నారు.కాంగ్రెస్ ఎంపీ సీట్లకు గండి కొట్టే కుట్ర లో భాగమే ఈ ఈడి నాటకమని తెలిపారు.బీజేపీ బి అర్ ఎస్ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. బిజెపి కేంద్ర మంత్రులు ఢిల్లీలో ఉన్నప్పుడు ఒక తీరుహైదరాబాద్ వచ్చాకా ఇంకో తీరు మాట్లాడుతున్నారన్నారు.కాంగ్రెస్ మీద ఏదో ఒక నింద వేయాలని కిషన్ రెడ్డి చూస్తున్నారని ప్రజలు నమ్మడం లేదని తెలిపారు. ఢిల్లీ రాజకీయం అంతా పొల్యూషన్ తయారైయ్యాయని పేర్కొన్నారు. మతంతో రాజకీయం చేయాలని బీజేపీ చూస్తుందని అన్నారు. మోడీ పెట్టిన అన్ని బిల్లులకు మద్దతు ఇచ్చారు కేసీఆర్ ఎంపిలు మద్దతు ఇచ్చారన్నారు. కేసీఅర్ మోది ప్రేమ రాజకీయాలు నడుపు తిన్నారని తెలిపారు. ఈ మధ్య బిజెపి బిఆర్ ఎస్ లవర్స్ మధ్య ఏం చెడిపోయిందో కానీ రెండేళ్లు గ్యాప్ వచ్చినట్టు నటించారు మళ్ళీ మైత్రి కుదిరిందని అన్నారు. కిషన్ రెడ్డి డీజిల్ ధర పెంచినం అని చెప్పగలడా అని ప్రశ్నించరు. గ్యాస్ ధర పెంచింది మీరే బిజెపి వారే కదా అన్నారు.బిజెపి తప్పులు కప్పి పుచ్చుకోవడం కి కాంగ్రెస్ పై నిందలు వేస్తోందని అన్నారు. రెండేళ్ల క్రితం సమ్మక్క సారాలమ్మ జాతరకు జేంద్ర మంత్రి అర్జున్ ముండా వెళ్లి జాతీయ జాతరగా ప్రకటిస్తాం అన్నారు. ఇప్పుడు కిషన్ రెడ్డి మేడారం వెళ్లి జాతీయ పండుగలు చేస్తాం అని చెప్పలేద అన్నారు. మేడారం అమ్మవారిని కూడా రాజకీయ లబ్దిపొందేందుకే వెళ్ళారా అని హెద్దవ చేశారు.నాలుగు రాష్ట్రాల ప్రజలు మేడారం వస్తారన్నారు. మీరే జాతీయ పండగ చేస్తాం అన్నారు. మీరే అలాంటివి లేవు అనటం ఏమిటని ప్రశ్నించారు. బాధ్యత కలిగిన



మంత్రులు ఇన్ని అబద్దాలు చెప్పడం సరికాదని అన్నారు. పదేళ్ల నుండి ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు బీజేపీ నేతలు మూడు ఎంపీలు కూడా గెలవకపోతే ఇబ్బంది ఐతది అని బిజెపి పార్టీ కి భయం పట్టుకుందని తెలిపారు.అసెంబ్లీ ఎన్నికల ముందు కవిత ని ఈ డి అరెస్ట్ చేస్తుందని అని బండి సంజయ్ చెప్పారు.వారానికి ఒకసారి కవిత అరెస్ట్ అని చెప్పేడం అలవాటు చేసుకోవడం విచారకరమని తెలిపారు. బిజెపి నేతల నోట నోటీసులు మాటలు రాగానే ఈ డి నోటీసు జారీ అవుతున్నవని తెలిపారు. ఈ డి డిపార్ట్ మెంట్ కి విలువ లేకుండా చేసింది బీజేపీ పార్టీ అన్నారు. తెలంగాణ లో కాంగ్రెస్ అధికారంలోకి రావద్దు అని బీజేపీ కవితను అరెస్ట్ చేయించి సింపతి పాలిటిక్స్ చేయాలనీ చూసిందన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేట్టు లేదనే అప నమ్మకం తో బి అర్ ఎస్ వస్తోంది అని కవిత ఎపిసోడ్ అపేశారన్నారు. మళ్ళీ సీబీఐ నిందితురాలిగా ఇప్పుడు చేర్చిందని తెలిపారు. ఎంపీ ఎన్నికల కోసం బి అర్ ఎస్ బీజేపీ మధ్య అవగాహన కుదిరిందేమో అని అనుమానం వ్యక్తం చేశారు.తెలంగాణ ప్రజల్ని మోసం చేయడం బిజెపి పార్టీ అలవాటు చేసుకోందని విమర్శించారు.రాష్ట ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన ఆదరిస్తున్నారని అన్నారు.17 పార్లమెంట్ సీట్లు గెలుస్తోదని ధీమా ను వ్యక్తం చేశారు.

## హాస్టల్ విద్యార్థులకు.. ఆత్మవిశ్వాసమే కొండంత అండ

### మర్రి చెన్నారెడ్డి హెచ్ఆర్డిలో సాంఘిక సంక్షేమ అధికారులకు సైకాలజీ అధ్యాపకుల బోధన

**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము, చైతన్యమే కొండంత అండ అని సైకాలజీ ప్రొఫెసర్లు అన్నారు. ఇటీవల సంక్షేమ గృహాలలో జరుగుతున్న వరస సంఘటనలపై డాక్టర్ మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో షెడ్యూల్ కులాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎన్.శ్రీధర్ సూచన మేరకు షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారులకు ఒకరోజు ఓరియంటేషన్ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎంసిఆర్ హెచ్ఆర్డి డైరెక్టర్ జనరల్, తెలంగాణ ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశాంక్ గోయల్ మాట్లాడుతూ ఓరియంటల్ శిక్షణ తరగతులు హాస్టల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. హాస్టల్ విద్యార్థులకు మానసిక దృఢత్వాన్ని పెంపొందించేందుకు ఒకరోజు శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడాన్ని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను అభినందించారు. జిల్లా అధికారులకు జరిగిన ఓరియంటేషన్ శిక్షణ తరగతుల తీరు పట్ల షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ డాక్టర్ ఎన్.శ్రీధర్, కమిషనర్ రాహుల్ బొజ్జ సంతృప్తి వ్యక్తం చేశారు. అధికార యంత్రాంగం అంతా విద్యార్థుల పట్ల అప్రమత్తంగా ఉండి వారి బాగోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. జిల్లాస్థాయిలో వసతి గృహ సంక్షేమ అధికారులు విద్యార్థులు, తల్లిదండ్రులను సమన్వయ పరిచే విధంగా శిక్షణ తరగతులను నిర్వహించాలని జిల్లా అధికారులను కోరారు. హాస్టల్ విద్యార్థుల విద్య, వైద్యం, ఆరోగ్య సమస్యల విషయంలో



ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. అడిషనల్ డైరెక్టర్ డి.ఉమాదేవి, జాయింట్ డైరెక్టర్ బి.శ్రీనివాస్ రెడ్డిలు శిక్షణ తరగతుల నుద్దేశించి సందేశం ఇచ్చారు. శిక్షణా తరగతుల కోర్సు కో-ఆర్డినేటర్ డాక్టర్ జి.కందుకూరి ఉషారాణి మాట్లాడుతూ హాస్టల్ విద్యార్థులకు ఆత్మవిశ్వాసము మనోధైర్యాన్ని పెంచేలా శిక్షణ తరగతులు ఎంతగానో ఉపయోగపడతాయన్నరు. చైతన్య సదస్సుల ద్వారానే విద్యార్థులకు మానసిక స్థైర్యం పెంపొందించడం సాధ్యమన్నారు. ఎంసిఆర్ హెచ్ఆర్డి హెడ్, అసోసియేట్ ప్రొఫెసర్లు డాక్టర్ జి.పద్మజ, డాక్టర్ పి.స్వాతి, సైకాలజిస్ట్ సమత తదితరులు హాస్టల్ విద్యార్థులు నిత్యం సతమతమవుతున్న మానసిక ఒత్తిడి, నిద్రలేమి సమస్యలు, న్యూనత భావం తదితర అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర కార్యాలయ అధికారులు సిబ్బంది తెలంగాణలోని 33 జిల్లా సహాయ సంక్షేమ, వసతి గృహ సంక్షేమ అధికారులు దాదాపు 100 మంది తరగతులకు హాజరయ్యారు.

## ఆర్థిక అక్షరాస్యత కేంద్రాన్ని ప్రారంభించిన శరత్ బాబు

**చింతూరు, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ ఎల్.శరత్ అస్టిటంట్స్ మేనేజర్ విజయ్ కుమార్ చేతుల మీదుగా ఆర్థిక అక్షరాస్యతా కేంద్రం ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా యూనియన్ బాంక్ నోడల్ అధికారి ఏల్ శరత్ బాబు మాట్లాడుతూ సామాజిక భద్రతా పథకాలలో భాగంగా ప్రతి ఒక్క ఖాతాదారుడికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన అదే విధంగా అటల్ పెన్షన యోజన పట్ల




పూర్తి అవగాహన కలిగి ఉండాలని తప్పకుండా ప్రతి ఒక్కరు కూడా దానిని నమోదు చేసుకోవాలని, అదే విధంగా వ్యక్తిగత సమాచారాన్ని అనగా ఓటిపి, పిన్ నెంబర్స్ ను మొదలైనవి ఇతర ఏ వ్యక్తులతో తెలియపరచకుండా గోప్యత పాటించాలి అని, ఈ ఆర్థిక అక్షరాస్యత కేంద్రాల ద్వారా ప్రజలు బ్యాంకింగ్ సేవల పట్ల పూర్తి అవగాహన పొందాలని తెలియపరచడం జరిగినది. అసిస్టెంట్.మేనేజర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ రిజర్వ్ బ్యాంక్ డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్నెస్ ఫండ్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి సౌజన్యంతో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ వారి ఆధ్వర్యంలో అల్లూరి జిల్లాలో గతంలో 1 సి.ఎఫ్.ఎల్ సెంటర్ ఉన్నది కొత్తగా మూడవ ఫేస్ లో 6 కేంద్రాలను వివిధ మండలాలలో ఇదే రోజు ప్రారంభించడం జరుగుతున్నది అని చెప్పడం జరిగినది. ప్రతి ఒక్క ఖాతాదారునికి సుకన్య సమృద్ధి యోజన పథకం పట్ల అవగాహన కలిగి ఉండాలని దాని విధివిధానాలు ఏమిటో తెలుసుకొని తప్పకుండా ప్రతి ఒక్కరూ దీనిని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కేంద్రాల ద్వారా బ్యాంకులలో అందించే సేవింగ్ పథకాలను, రుణ పథకాలను, భీమా పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని తెలిపారు. అదేవిధంగా సైబర్ క్రైమ్స్ గురించి వాటి పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్లు కే సోమరాజు మాట్లాడుతూ ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసినటువంటి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎల్ శరత్ బాబు ఏబీఎన్ బివిజయకుమార్. సొసైటీ ఫర్ సోషల్ ట్రాన్స్ఫర్మేషన్ సంస్థ తరఫున ధన్యవాదాలు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్స్, స్థానిక ప్రజలు పాల్గొనడం జరిగినది.

## మొక్కులు చెల్లించిన ఎమ్మెల్యే



**పెద్దపల్లి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** నియోజకవర్గంలోని వివిధ గ్రామాల సమ్మక్క సారలమ్మలను దర్శించుకొని మొక్కులు చెల్లించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు. ఈరోజు పెద్దపల్లి నియోజకవర్గంలోని ఓదెల మండలం, కొలనూరు గ్రామంలో శ్రీరాంపూర్ మండలం, పెగడపల్లి గ్రామంలో మీర్జాంపేట గ్రామంలో పెద్దపల్లి మండలం, హనుమంతునిపేట గ్రామంలో జరుగుతున్న సమ్మక్క సారళమ్మ అమ్మవార్ల జాతర మహెూత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సమ్మక్క సారళమ్మ అమ్మవార్లను దర్శించుకొని హాన్మంతునిపేట గ్రామంలో ఆ వన దేవతలకు తన ఎత్తు బంగారం (బెల్లం)తో మొక్కులు చెల్లించుకోని నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను వేడుకున్న పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎమ్మెల్యే విజయరమణ రావు ను జాతర జరిగే గ్రామాల ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిదులు, గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోడ్రైవర్లు నిబంధనలు పాటించాలి

### తల్లాడ ఎస్సై కొండలరావు



**తల్లాడ, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తల్లాడ మండలంలో ఉన్న ఆటో, టాటాఏసీ వ్యాన్ డ్రైవర్లు తప్పనిసరిగా నియమాలను పాటించాలని తల్లాడ ఎస్సై బి కొండలరావు సూచించారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఆటో, వ్యాను ఏ వాహనమైన పూర్తిగా డాక్యుమెంట్స్ తో కండిషన్ లో ఉండాలన్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్, తదితర పత్రాలన్నీ కలిగి ఉండాలన్నారు. ఆటోడ్రైవర్లు కూలీలతో భారీగా ప్రజలను తరలిస్తున్నారన్నారు. ఈ క్రమంలో ఈ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. డ్రైవర్ పక్కన అటు ఇటు ఎవరు కూర్చోకూడదన్నారు. ఆటోల్లో , వ్యాన్ లలో సామర్థ్యానికి మించి కూలీ ప్రయాణికులను ఎక్కించరాదని, ఎక్కిస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఆటోల్లో పెద్ద పెద్ద సౌండ్ పెట్టి వాహనాలు నడపొద్దన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు విధిగా పాటించాలని, లేనిపక్షంలో డ్రైవర్లపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

# రమణ దీక్షితులు అసత్య ఆరోపణలు

- స్వామివారి నైవేద్య ప్రసాదాలను గంపలు గంపలుగా రమణ ఇంటికి
- రమణ సేవా టికెట్లపై విజిలెన్స్ విచారణ జరపాలి
- విశ్రాంత ఉద్యోగి ని విధుల నుంచి తొలగించాలి

**తిరుమల, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** శ్రీవారి ప్రధాన అర్చకులు అయిన రమణ దీక్షితులు ప్రతి ఎన్నికల సమయం ముందు శ్రీవారి భక్తులపైన అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటూ తన ఉనికిని చాటుకుంటున్నారని అతనిపై విజిలెన్స్ ఎంక్వయిరీ జరపాలని వెంటనే విధుల నుంచి తొలగించాలని ఎంప్లాయిస్ యూనియన్ చైర్మన్ చీర్ల కిరణ్ డిమాండ్ చేశారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రమణదీక్షితులు చేసిన ఆరోపణలను హిందువుల మనోభావాలు దెబ్బతినెలా భక్తులను కించపరిచేలా సాక్షాత్తు శ్రీవారి పైన,టీటీడీ సంస్థ పైన, చైర్మన్ పైన, ఈవో ధర్మారెడ్డి పైన మరియు ఉద్యోగుల పైన రమణదీక్షితులు చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నాము. నిరధారణ ఆరోపణలు, అవాస్తవాలనీ ఎన్నికల సమయంలో ఒక్కోసారి ఒక్కో విధంగా వ్యవహరిస్తూ రాజకీయాలను తన కనుమూలంగా మలుచుకుంటూ శ్రీవారి భక్తుల పైన అబాండాలు మోపుతున్న రమణ దీక్షితులపై వెంటనే చర్యలు తీసుకొని అతని శిక్షించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగా శ్రీవారికి నైవేద్యం, కైంకర్యాలు సరిగ్గా జరగడం లేదని చేసిన ఆరోపణను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఈయన ప్రధాన అర్చకులుగా ఉన్నప్పుడు శ్రీవారికి నైవేద్యం, కైంకర్యాలు సరిగ్గా చేసేవాడు కాదు శ్రీవారికి పెట్టి ప్రసాదంను కూడా ఇంటికి పట్టుకు పోయేవాడు. రోజు ఆయన సిఫారసు లేఖ పై వందలాది లడ్డు లు, వడలు తీసుకొన్న వాడు. గంపల కొది అన్న ప్రసాదాలను ఇంటికి తీసుకెళ్ళేవాడు. పెద జియ్యర్, చిన జియ్యర్



స్వాములు ఇద్దరూ వారానికి ఒక సారి ఈఓ ధర్మారెడ్డి కి సాష్టాంగ నమస్కారం చేస్తారని, అలా చేయకపోతే వాళ్లకు ఇచ్చే మూడు నాలుగు కోట్ల నిధులను నిలిపివేస్తారని వ్యంగ్య మాటలతో సాక్షాత్తు శ్రీవారినే అవమానించాడు రమణదీక్షితులు. గతంలో ఈయన ఎంతమందికి సాష్టాంగ నమస్కారాలు చేస్తారో, ఎంత మంది దగ్గర కోట్ల రూపాయలు తీసుకున్నాడో చెప్పాలి. రమణదీక్షితులు తిరుమలలో తన నివాసంలో ఉన్న కిచెన్ లో ఏవో అసాంఘిక కార్యలాపాలు జరుగుతున్నట్లు మాకు అనుమానాలు ఉన్నాయి. తిరుమల ఆలయంలోని పరకామణిలో నిధుల కోసం తవ్వకాలు చేస్తున్నారని, వెయ్యి కాళ్ల మండపం గానీ, దేవ మండపం కానీ అన్నీ నిధుల కోసమే తవ్వారని ఆరోపించడం అవాస్తవం. రమణధీక్షితులు తిరుమలలో ఉన్న తన నివాసం లో గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నట్లు మాకు అనుమానం గా ఉంది. 4 దశాబ్దాల పాటు భక్తులు సమర్పించిన తలనీలాలు, హుండీ కలెక్షన్ ద్వారా వచ్చిన కానుకలను జీతం రూపంలో ఈ రమణ దీక్షితులు తీసుకోలేదా 40 సంవత్సరాలు పాటు తిరుమల తిరుపతి దేవస్థానం లో పనిచేసి వి వి ఐ పి సేవలో తరించి, డబ్బు, పేరుప్రతిష్టలు సంపాదించి తిరుపతిలో నాలుగు విలాసవంతమైన భవనాలు, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలలో విల్లాలు, అపార్ట్మెంట్ లు, భవనాలు పొంది తిరగడానికి బి. యమ్.బెంజ్ మొదలైన విలువైన కార్లలో కొనుగోలు చేసి వాటిలో తిరుగుతూ ఈ రోజు భక్తులను అవమానించేలా హుండీలో కానుకలు వేయకండి అని భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ, అన్నం పెట్టిన సంస్థను ఇంత హేళనగా, అవమానకరంగా మాట్లాడడాని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. హిందువుల రాజధాని అయిన పవిత్ర పుణ్యక్షేత్రం ప్రపంచంలో కోట్లాది మంది భక్తిశ్రద్ధలతో కొలిచే ఆ కలియుగ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి సేవకులైన చైర్మన్ ని, ఈఓ ని క్రిస్టియన్ లని ధర్మారెడ్డి కుమారుడు చనిపోతే దహనం చేయలేదు ఖననం చేశారని, వేద మంత్రాలు అనరగలంగా చెప్పే కరుణాకర్ రెడ్డి ధర్మారెడ్డి హిందూ సంప్రదాయం పాటించరని, బొట్టు కూడా పెట్టుకోరని విమర్శించడం, ఉద్యోగుల పట్ల చులకనగా మాట్లాడడం, సంస్థ పట్ల అవమానకర రీతిలో అవహేళన చేయడం, నిందలు, నిరధారణ ఆరోపణలు చేయడం ఉద్యోగ సంఘ నాయకులుగా, ముఖ్యంగా ఒక హిందువుగా చాలా భాధ పడుతున్నాము. పవిత్రమైన పుణ్యక్షేత్రంలో అసాంఘిక కార్యలాపాలు జరుగుతున్నాయని, అన్యమత విస్తృతంగా వ్యాపించిందని, నిధుల కోసం తవ్వకాలు జరుగుతాయని, భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడడం సమంజసం కాదని అటు టీటీడీ ఉద్యోగుల తరపున, ఉద్యోగ సంఘ నాయకుల తరపున తితిదే ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున తీవ్రంగా కండిస్తూ, హెచ్చరిస్తున్నాము. గతంలో కూడా ఇతను ఇటువంటి వ్యాఖ్యలు చేసినప్పుడు మేము తీవ్రంగా ఖండించడం జరిగింది. కానీ అతగని తీరు మారలేదు. కావున వెంటనే రమణ దీక్షితులను టీటీడీ నుండి తొలగించి, ఆయనకు తిరుమలలో కేటాయించిన నివాసంను స్వాదీన పరుచుకోవాలని డిమాండ్ చేస్తున్నాము. టీటీడీ పట్ల అవమానకర రీతిలో ప్రవర్తించిన అతని పై చర్యలు తీసుకోకపోతే శనివారం నుండి ఎ డి.బిల్డింగ్ వద్ద నిరసన చేస్తామని టీటీడీ చైర్మన్ కి ఈఓ కి తెలియచేస్తున్నాము.ఈ సమావేశంలో రంగనాయక్, సునీల్ కుమార్, శ్రీహరి, పవన్, మణికంఠ, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## కుంట్రపాకంలో.. పేదలకు ఇళ్ల పట్టాలు ఇప్పించండి



**తిరుపతి, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** తిరుపతి రూరల్ మండలం కుంట్రపాకంలో ఇళ్ల పట్టాల గురించి ఆందోళన చేశామని,ఆ విషయంలో అండగా నిలబడాలని సీ పీ ఐ పార్టీ నాయకులు విజ్ఞప్తి చేశారు.శుక్రవారం తుమ్మలగుంటలో తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని కలసి వినతి పత్రం సమర్పించారు.పేదవారికి ప్రస్తుతం గుడిసెలు వేసుకుంటామని తెలిపారు.అవిలాలకు చెందిన సోమేష్ యాదవ్ ఆ స్థలము పక్కన భూమి ఉన్నందున అతను స్వాధీనంలో పెట్టుకొని, ఎవరినీ రానీయకుండా సర్వే నెంబర్ 612లో 113 ఎకరాల భూమిని గ్రీన్ ట్రిబ్యునల్ లో వేసి అడ్డుకుంటున్నారని మేము ప్రస్తుతం గుడిసెలు వేసుకుని గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు కొట్టించుకుంటామని చెప్పారు.అందుకు మీ సహకారం అవసరమని కోరగా దానికి మోహిత్ రెడ్డి నా నియోజకవర్గ ప్రజలకు ఇల్లు పట్టాలు వస్తుందంటే నాకు సంతోషమే అని ఆ విషయాన్ని అధికారులతో మాట్లాడి న్యాయం చేయాలని సూచించారు.పేదల సమస్య పట్ల చెవిరెడ్డి మోహిత్ రెడ్డి స్పందించిన తీరు పట్ల కమ్యూనిస్టు పార్టీ నేతలు అభినందనలు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో...

# అవినీతి కిరణాలు



**● బజారున పడ్డ ఓ మహిళ కుటుంబం ● విచారణ చేయమంటే వివరణతో సరిపెట్టారు**
**● కన్నీటి పర్యంతమైన మణుగూరుకు చెందిన సాధన**

**భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** భద్రాద్రి కొత్తగూడం జిల్లా మణుగూరుకు చెందిన సాధనకు తీవ్ర అన్యాయం బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కేంద్రంగా జరిగింది. తన సొంతోళ్ళే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలోని అవినీతి అధికారుల అండతో తనకు శఠగోపం పెట్టారు. వీలునామా రద్దు, వీలునామా రిజిస్ట్రేషన్ అనే వాటికి పాఠించవలసిన కనీస నియమాలు పాటించకుండానే అధికారులు వ్యవహరించిన తీరుతో సాధన కుటుంబం రోడ్డున పడింది. తనకు జరిగిన అన్యాయంపై విచారణ జరిపించి న్యాయం చేయమని జిల్లా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారికి సెప్టెంబర్ 19న,వరంగల్ డిఐజికి సెప్టెంబర్ 21న వారి కార్యాలయాల్లో స్వయంగా ఫిర్యాదు చేసింది. సంభందిత అధికారులు విచారణ చేయకుండా కేవలం వివరణ మాత్రమే బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ నుంచి తీసుకొని ఆయన ఇచ్చిన వివరణను జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి సాధనకు నవంబర్ 6న పంపించారు. ఆరోపణలు వ్యక్తమవుతున్న అంశాన్ని తీవ్రంగా పరిగణించవలసిన అధికారులు కేవలం వివరణతోనే సరిపెట్టడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ ఇచ్చిన వివరణను జిల్లా రిజిస్ట్రార్ నేటి వరకు వరంగల్ డిఐజికి పంపక పోవటం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటో అంతు చిక్కటం లేదు. కనీసం వరంగల్ డిఐజి కార్యాలయం అధికారులు సైతం సాదన పిర్యాదుపై విచారణ ఎంత వరకు వచ్చిందో ఆరా తీయక పోవటం వెనుక అవినీతి కిరణాల ప్రభావం ఏమైనా ఉందా అనే సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. సాధనకు తన తాతయ్య అమ్మమ్మలు వారి పేరున ఉన్న ఆస్తిని 19-3-2020వ సంవత్సరంలో బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు వారి తదనంతరం చెందినట్లు వీలునామా రాసారు. అందులో ఆమె తాతయ్య 2021వ సంవత్సరంలో చనిపోవడంతో వీలునామా ప్రకారం ఆయన పేరు మీద ఉన్న 8-1-67నంబర్ గల ఇల్లు సాధనకే చెందుతుంది. 2023వ సంవత్సరం జూలై12న ఆమె అమ్మమ్మ పూలమ్మ సైతం చనిపోయింది.వీలునామా ప్రకారం ఆ ఆస్తికి సైతం వారసురాలు సాధనే అవుతుంది. కానీ క్రిమినల్ మైండ్ కలిగిన వారు వారి ప్రతాపాన్ని చూపించటం మొదలు పెట్టి ఈ ఆస్థిని కొల్లగొట్టడానికి పక్కా ప్రణాళిక రచించారు. పూలమ్మ వీలునామా రద్దు పరిచి సాదన చెల్లెలు పూజితకు చెందునట్లుగా మరో వీలునామా సృష్టించినట్లు సాధన ఆరోపిస్తుంది. ఆ ఆరోపణలలో కొన్ని బలమైన అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వీలునామా రద్దు కోసం నూతన వీలునామా కోసం వంద రూపాయల విలువ కలిగిన రెండు స్టాంప్ పేపర్లను కొత్తగూడెంలోని ఓ స్టాంప్ వెండర్ దగ్గర ఫిబ్రవరి 16, 2023వ సంవత్సరంలో పూలమ్మే కొనుగోలు చేసినట్లుగా ఉంది. కానీ అదే రోజున పూలమ్మ ఖమ్మంలోని ప్రార్ధనలో ఉన్నట్లు సాధన చెబుతోంది. వాస్తవానికి 2017వ సంవత్సరం నుంచి వృద్దులు ఇద్దరూ సాధనతోనే ఉన్నారని ఎప్పుడూ విడిచిలేరని చుట్టు ప్రక్కల వారు అఫడవిట్ సైతం ఇచ్చారు. అంటే స్టాంప్ పేపర్లు కొన్న రోజున కానీ ఆమె చెల్లెలకు వీలునామా రాసినట్లుగా చూపుతున్న తేదీన కానీ పూలమ్మ వారి దగ్గర ఉండే అవకాశాలు లేనే లేవు. బూర్గంపాడు రిజిస్ట్రార్ కార్యాలయంలో వీలునామా రద్దుతో పాటుగా నూతన వీలునామా సృష్టించిన విషయంలో పూలమ్మ స్థానంలోకి ఓ పాత్రదారిని క్రిమినల్ వ్యవహారాలలో ప్రతాపం చూపించే సూత్రదారులు సృష్టించినట్లుగా సాదన ఆరోపిస్తూనే అధికారులకు ఫిర్యాదు చేసింది. వీలునామా రద్దు పరుస్తున్నపుడు పాత వీలునామాను బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయ అధికారులు ఎందుకు పరిశీలించలేదు, అదే విధంగా వీలునామా రద్దు పత్రము పైన బుక్ నంబర్ వ్రాయకుండానే వీలునామా ఎలా రద్దు పరుస్తారు అన్నది అంతు చిక్కని ప్రశ్న. విజయరావు పేరు మీద ఉన్న ఆస్తి ఆయన రాసిన వీలునామా ప్రకారం ఆయన మరణించిన వెంటనే సాధనదే అవుతుంది. ఆయన పేరు మీద ఉన్న ఆస్తిని పూజితకు వీలునామా వ్రాయడానికి ఎలా సాధ్యం అవుతుంది. సరైన పత్రాలు లేకుండా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏ విధంగా వీలునామా రిజిస్టర్ చేసారు అనే కోణంలో సంభందిత శాఖాదికారులు ఇప్పటి వరకు విచారణ చేయక పోవటం వెనుక ఏ అంశాలు బలంగా పని చేస్తున్నాయో అర్థం కావటం లేదు. విచారణ జరపమని అభ్యర్ధిస్తే వివరణతో సరిపెట్టడం, ఆ వివరణను జిల్లా అధికారి వరంగల్ స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డిఐజికి పంపక పోవటం వెనుక గల కారణాలు అర్ధం కావటం లేదు. సాధన తనకు జరిగిన అన్యాయంపై ప్రైవేటు కంప్లైంట్ చేయగా బూర్గంపాడు పోలీసులు జిల్లా రిజిస్ట్రేషన్ అధికారికి జనవరి 1న పూర్తి స్థాయిలో సమాచారం ఇవ్వమని అడగగా ఈ రోజు వరకు వారు స్పందించక పోవటం విశేషం. ఇప్పటికైనా సంభందిత శాఖాదికారులు స్పందించి అవినీతి కిరణాలను గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## బిక్కేరు వాగులో.. అక్రమ ఇసుక రవాణాను అడ్డు కుంటాను

### ఎమ్మెల్యే మందుల సామేలు



**అడ్డగూడూరు, ఫిబ్రవరి 25 (నిఘా న్యూస్):** బిక్కేరు వాగులో చెక్ డాంలు పూర్తి చేసి ఈ వాగులో అక్రమ ఇసుక రవాణా అడ్డకుంటానని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. శుక్రవారం తన స్వగ్రామమైన ధర్మారం గ్రామంలో తను కౌలుచేస్తున్న పొలంను పరిశీలించి పొలం పక్కనే బిక్కేరు వాగులో చెక్ డాం పనులను పరిశీలించారు.వాగులో ఇసుక రవాణా కోసం వేసిన రోడ్డును చూసి ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఇసుక రవాణాను చూసి కాంగ్రెస్ పార్టీకి ఈ తుంగతూర్తి నియోజకవర్గంలో ఈ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చి గెలిపించారు.ప్రజలకు రుణపడి ఉంటూ ఈ ప్రాంత వనరులను కాపాడుతామన్నారు.తదనంతరం గ్రామంలో అబివృద్ది పై పరిశీలించారు. గ్రామంలో సిసిరోడ్లు, మురుగు కాల్వలు ,పాఠశాల వసతులు, ఐకేపీ నిర్వహణకు స్థలం పరిశీలించారు.గ్రామస్తులను ఆప్యాయంగా పలుకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులతో సమీక్షించారు. ఈ కార్యక్రమంలో రైతులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ ఔషధం... శాస్త్రీయ రుజువుకు కేంద్రం కృషి



**హైదరాబాద్, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** సాంప్రదాయ ఔషధం ప్రతి సూత్రీకరణ శాస్త్రీయత రుజువుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఇందులో భాగంగానే షిల్లంగ్ నార్త్ ఈస్టర్న్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద, హెూమియోపతి(ఎన్ఈఏఐహెచ్)లో సామర్థ్యాన్ని పెంచడానికి బహుళ ప్రాజెక్టులను కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించినట్లు ఆయుష్ హైదరాబాద్ ప్రతినిధులు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్ఈఏఐహెచ్ సంస్థ ఇప్పటికే ఆయుర్వేదం, హెూమియోపతిలో దాదాపు వెయ్యి మంది నిపుణులకు శిక్షణ ఇచ్చిందని వారు తెలిపారు.

## ఘనంగా ఉరుడమ్మ జాతర

### భక్తి శ్రద్ధలతో మహిళల బోనాలు



**తాండూరు, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** బషీరాబాద్ మండల పరిధిలోని నవలగా గ్రామంలో గ్రామ పెద్దలు శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఊరడమ్మ జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా బోనాల పండుగ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. భక్తి శ్రద్ధతో మహిళలు బోనాలను అందంగా ముస్తాబు చేసుకుని గ్రామంలోని ప్రధాన వీధుల మీదుగా మహిళలు బయలుదేరి ఊరడమ్మ ఆలయం వద్దకు చేరుకుని గ్రామ దేవతకు బోనాలను, నైవేద్యమును సమర్పించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ తమ మొక్కులు తీర్చుకున్నారు. గ్రామ దేవత ఆశీస్సులతో గ్రామంలోని రైతులు, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవనం గడపాలని భక్తులు అమ్మవారిని కోరారు. జాతర ఉత్సవంతో గ్రామమంతా సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మహిళలు గ్రామస్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యాంకర్‌ను కిడ్నాప్ చేసిన మహిళ రిమాండ్



**ఉప్పల్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** ఓ టీవీ ఛానల్ యాంకర్ పై ఆశ పడి కిడ్నాప్ చేసిన ఓ మహిళను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. శుక్రవారం ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మల్కాజ్ గిరి ఏసీపి కే. పురుషోత్తం రెడ్డి, సీఐ ఎన్. ఎలక్షన్ రెడ్డి ఎస్ఐలు బి. నెహ్రూ, మధుసూదన్ లతో కలిసి వివరాలను వెల్లడించారు. మాదాపూర్ కు చెందిన భోగి రెడ్డి త్రిష్ణ తనను కిడ్నాప్ చేసినట్లు జెమిని టీవీ ఛానల్ యాంకర్ ప్రణవ్ అనే వ్యక్తి ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. భోగి రెడ్డి త్రిష్ణ (31) అనే మహిళా డిజిటల్ మార్కెటింగ్ బిజినెస్ నడుపుతుంది. భారత్ మ్యాట్రిమోనిలో చైతన్య రెడ్డి పేరుతో నకిలీ ఐడి ని క్రియేట్ చేసిన వ్యక్తితో త్రిష్ణ పరిచయం పెంచుకుంది.అయితే నకిలీ ఐడిలో యాంకర్ ప్రణవ్ ఫోటో ఉండటంతో,త్రిష్ణ యాంకర్ ప్రణవ్ ని, ఇంస్టాగ్రామ్ లో పరిచయం చేసుకొని ఇష్టం పెంచుకుంది.ఆ ఇష్టంతోనే 40 లక్షల రూపాయలు ఇంస్టాగ్రామ్ లో పరిచయమైన నకిలీ వ్యక్తికి ఇచ్చింది. ప్రణవ్ కే ఇచ్చిన అని ప్రణవ్ ను ఈ నెల 11వ తేదీ అర్ధరాత్రి ఇంటికి వస్తున్న సమయంలో ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్ దగ్గర ప్రణవ్ కారుని నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు అడ్డుకొని కిడ్నాప్ చేసి మాదాపూర్ ఆఫీస్ కు తీసుకువెళ్లి విచక్షణరహితంగా కొట్టారని ప్రణవ్ ఉప్పల్ పిఎస్ లో ఫిర్యాదు చేయగా రంగంలోకి దిగిన పోలీసులు కిలాడి లేడిని అరెస్టు చేసి ఉప్పల్ పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు. కిడ్నాప్ చేసిన నలుగురు వ్యక్తులు పరారీలో ఉన్నారని వారికోసం గాలిస్తున్నారు.భారత్ మాట్రిమోనీ లో నకిలీ ఐడి క్రియేట్ చేసిన వ్యక్తికి, యాంకర్ ప్రణవ్ కు ఎలాంటి సంబంధం లేదని, త్రిష్ణ అనే మహిళ పై కేసు నమోదు చేసి ఆమె వద్ద నుంచి ఆపిల్ ఐఫోన్, ఆపిల్ ఎయిర్ ట్యాగ్ లను స్వాధీనం చేసుకొని రిమాండ్ కు తరలించినట్లు వెల్లడించారు. ఈ మేరకు ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మహిళలు అన్ని రంగాలలో రాణించాలి







### పురుషులతో సమానంగా మహిళలు ఎదుగుతున్నారు

**మేడ్చల్, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ శిక్షణ కళాశాలలో జరిగిన పోలీసు శిక్షణ 2024 ప్రారంభపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శిఖా గోయల్, ఏడిజి, సి ఐ డి తెలంగాణ ఫ్యాక్ డైరెక్టర్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో హైదరాబాద్ విచ్చేసి మేడ్చల్ పోలీస్ శిక్షణ లో 422 మంది శిక్షణార్ధులు డబ్ల్యూ ఎస్ సి టి పి సి ఎస్(ఏ ఆర్) పోలీసు శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణిస్తున్నారని దేశ ప్రగతిలో పురుషులతో సరి సమానంగా మహిళలు పాలుపంచుకోవాలని, పోలీసు శాఖను ఎంచుకున్న మహిళలు ఉద్యోగంతో పాటు కుటుంబాన్ని కూడా సమర్ధవంతంగా నిర్వహించగలరని, శిక్షణ సమయంలో శారీరక, మానసిక దృఢత్వాన్ని సాధించాలని దాని వలన రాబోయే 30 సంవత్సరాలు సమాజానికి సమర్ధవంతంగా సేవ చేయగలరని వ్యాఖ్యానించారు. పోలీసు కుటుంబంలోకి రాబోతున్న 422 మంది మహిళా శిక్షణార్ధులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ , అంబర్పేట్ పోలీస్ శిక్షణ కళాశాల ప్రిన్సిపల్ పి.మధుకర్ స్వామి పోలీస్ కళాశాల ఇండోర్ అవుట్డోర్ ఫ్యాకల్టీ, శిక్షణార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో విద్యార్థులకు ఉచిత ప్రయాణం



**విశాఖపట్నం, ఫిబ్రవరి 23 (నిఘా న్యూస్):** పదో తరగతి విద్యార్థులకు ఆర్టీసీ శుభవార్త చెప్పింది. మార్చి 18 నుంచి 30వ తేదీ వరకు జరిగే పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం కల్పిస్తున్నట్లు వెల్లడించింది. పరీక్ష హాల్ టికెట్ చూపించి పరీక్షా కేంద్రాలకు వెళ్ళొచ్చని తెలిపింది.పల్లె వెలుగు అల్ట్రాపల్లె వెలుగు,సిటీ ఆర్డినరీ బస్సుల్లో ఈ సదుపాయం కల్పిస్తున్నట్లు విశాఖలో ఆర్టీసీ అధికారులు శుక్రవారం వెల్లడించారు.

## హైదర్ షా కోట్‌లో కామ పిశాచి

- మహిళను వేధిస్తున్న స్థానిక నేత సుదర్శన్
- నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసిన మహిళ
- కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**నార్సింగి, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి హైదర్ షాకోట్ ప్రాంతానికి చెందిన ఓ రాజకీయ పార్టీకి చెందిన సుదర్శన్ అనే వ్యక్తి గత కొన్ని నెలలుగా తనను వేధిస్తున్నాడని అదే ప్రాంతానికి చెందిన ఓ మహిళ గురువారం నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేసింది. హైదర్ షాకోర్ట్ ప్రాంతానికి చెందిన ఓ మహిళను కామ వాంచ తీర్చాలంటు మొబైల్ ఫోనులో అసభ్యకరమైన వీడియోలను చూపిస్తూ తనను వేధిస్తూ తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాడని మహిళ ఫిర్యాదు చేయడం జరిగిందని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపారు.

## కళ్యాణకట్ట... క్షురకులకు వేతనాలు పెంచాలి

### 26న టిటిడి పరిపాలనా భవనం వద్ద ధర్నా



**తిరుమల, ఫిబ్రవరి 23(నిఘా న్యూస్):** తిరుమల కళ్యాణ కట్టలో దశాబ్ద కాలానికి పైగా పని చేస్తున్న క్షురకులకు వేతనాలు పెంచకుండా టిటిడి యాజమాన్యం ఇబ్బంది పెట్టడం సమంజసం కాదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, శ్రీవారి కల్యాణ కట్ట క్షురకుల యూనియన్ గౌరవాధ్యక్షులు కందారపు మురళి అన్నారు. శుక్రవారం యశోదా నగర్ లోని వేమన విజ్ఞాన కేంద్రంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన ప్రసంగించారు. 850 మంది పీస్ రేటు కార్మికులుగా పనిచేస్తున్న క్షురకులలో కేవలం 18మందికి మాత్రమే వేతనాలు పెంచారు.ఈ 18మంది లక్ష్మీ, శ్రీనివాసా కార్పొరేషన్లో ఉండటమే కారణమని చెబుతున్నారు. మిగిలిన 800మందికి పైగా క్షురకులు తమ సర్వీసులను రెగ్యులరైజ్ చేయమని కోరుతూ కోర్టుకు వెళ్లిన కారణంగా వేతనాలు పెంచడం లేదని ధార్మిక సంస్థ నిర్ణయించటం ధర్మమేనా అని ప్రశ్నించారు. రెగ్యులరైజేషన్ కై కోర్టుకు వెళ్లటం క్షురకుల హక్కు. ఆ కారణంతో వేతనాలు పెంచకపోవటం న్యాయం కాదని అన్నారు. టిటిడి చైర్మెన్ కరుణాకర్ రెడ్డి పీస్ రేటు క్షురకులకు వేతనాలు పెంచుతామని, వందల కుటుంబాలకు న్యాయం జరుగుతుందని ప్రకటించి కేవలం 18 మందికి పెంచటంలో ఔచిత్యం ఏమిటని ప్రశ్నించారు. గతంలో కెఓడి (కెప్ట్ ఆన్ డ్యూటీ) పేరిట టిటిడి యాజమాన్యం వేధింపులకు పాల్పడి క్షురకులను తొలగించిందని, బోర్డు చైర్మన్ కరుణాకర్ రెడ్డి జోక్యంతో కెఓడి పేరిట తొలగించిన వారిని పనులలోకి తీసుకున్నారని గుర్తు చేశారు. చట్టవ్యతిరేక మైన కెఓడి విధానాన్ని శాశ్వతంగా తొలగించాలని డిమాండ్ చేశారు. సమస్యలపై ప్రశ్నిస్తున్నారన్న కారణంగా కళ్యాణకట్ట యూనియన్ నాయకులు శ్రీహరి, ప్రసాద్ లను తప్పుడు ఆరోపణలతో తొలగించారని, ఆ తరువాత విచారణలో వీరు ఎలాంటి తప్పులు చేయలేదని విచారణాధికారి దృవీకరించి నివేదికను అందజేసినా పనుల్లోకి తీసుకోక పోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రెగ్యులరైజేషన్ కై క్షురకుల తరపున కోర్టుకు వెళ్లారన్న కారణంతో ఉద్యోగాలు ఇవ్వకుండా వేధింపులకు పాల్పడుతున్నారని విమర్శించారు.తొలగించ బడినవారు 9మంది ఉన్నారని వీరందరిని తిరిగి ఉద్యోగాలలోకి తీసుకోవాలని కోరారు. కోర్టుకు వెళ్లారనన్న కారణం చూపి క్షురకులకు బస్సు పాసులు నిలిపివేశారని ఆరోపించారు. ఆఖరుకు బ్రహ్మోత్సవ బహుమానం కూడా ఇవ్వకుండా యాజమాన్యం అడ్డుపడిందని విమర్శించారు. కేశాల ద్వారా రూ.250కోట్లు ఆర్జిస్తున్న టిటిడి క్షురకుల ఆరోగ్య పరిరక్షణ గురించి పట్టించుకోవటం లేదని విమర్శించారు. వేతనాల పెంపుకు అడ్డుచెబుతూ నాయకులను తొలగించి చట్టవ్యతిరేక కార్యకలాపాలకు టిటిడి యాజమాన్యం పాల్పడుతున్నదని ఆరోపించారు. స్థానికుడైన ఛైర్మన్ కరుణాకర్ రెడ్డి యాజమాన్య వత్తిడి లకు లొంగి పోకుండా క్షురకుల సమస్య పరిష్కారానికి తోడ్పడాలని కోరారు. పై సమస్యల పరిష్కారానికి దశల వారీ ఆందోళన కార్యక్రమాలను చేపట్టనున్నా మని వారు తెలిపారు.

### 25వ తేదీన రౌండ్ టేబుల్ సమావేశం

26వ తేదీన టిటిడి పరిపాలనా భవనం ముందు భారీ ధర్నాను చేపట్టనున్నట్టు కందారపు మురళి తెలిపారు. కళ్యాణకట్ట క్షురకుల పోరాటానికి యావత్ ప్రజానీకం మద్దతు ప్రకటించాలని కందారపు మురళి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ క్షౌర వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. గంగులప్ప, యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి. శ్రీహరి, జి. ప్రసాద్ లు పాల్గొన్నారు.







Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com